# కణితి  కథనం

రచన మనోజ్ దాస్

స్వేచ్ఛానుసరణ ధనికొండ హనుమంతరావు

"నేను లోనికి రావచ్చునా?"

తెరలు తొలిగించబడిన ఉదయసంధ్యవలె వెలిగిపోతున్న ముఖం తొంగి చూసింది. సూర్యోదయాన్ని సూచించే చిరునవ్వు ఏ క్షణానయినా కనిపించవచ్చు.

ఐతే శర్మ ముఖంలోని మంచును ఆ వెలుగు హరించలేక పోయింది. చచ్చిన చేప కళ్ళవలె చూపు సారించాడు.

"నేను లోనికి రావచ్చునా అని అడుగుతున్నాను."

అప్పటికే మిస్ మెరిలిన్ శర్మ మంచం చివర కూర్చుంది. శర్మ భయపడిన విధంగానే అతని తలమీది కణితిని అనురాగంతో తడువుతోంది.

శర్మ ఒక నిట్టూర్పు విడిచాడు. పూర్వంవలె తన గుండె వేగంగా కొట్టుకోవలసిన పని లేదని తనకు తానే చెప్పుకున్నాడు. ఎందుకంటే తను మొత్తం శర్మగా ఆ యువతికి ఇంటరెస్ట్ కాదు. కేవలం తన తలమీది పెద్ద కణితి వైద్య విజ్ఞానసాధనరీత్యా గొప్ప ఇంటరెస్ట్‌ను కలిగించేదిగా ఉన్నది.

"మిష్టర్ శర్మా! నేను చెప్పే విషయాన్ని గూర్చి మీరు వూహించలేరు. నిజానికి యీ విషయం యావత్ప్రపంచానికే గొప్ప వార్త! నేను చెప్పనా? వొద్దు లెండి....డాక్టర్‌గారినే చెప్పనీయండి. ఐతే నేను ఉద్వేగాన్ని పొందుతున్నానో! ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్న యీ ఐదేళ్ళల్లోనూ మీ లాటి రోగిని మరొకర్ని నేను చూడ లేదు!" అన్నది మిస్ మెరిలిన్

ఆ తరువాత ఆమె సీతాకోక చిలుకవలె శర్మ మంచంచుట్టూ ఎంతో హుందాగా తిరిగింది.

చిత్రమైన రోగి! మిస్ మెరిలిన్ తనను ఎగతాళి చేస్తున్నదా? అలా ఐనా తను భరించక తప్పదు మరి. తను తలమీద ఉన్న కణితిని భరిస్తున్నంత మాత్రాన, అది తన శీలంతో కానీ, తన అంతరాత్మతో కానీ ఎలాటి సంబంధమూ లేకుండానే ఉన్నదనీ, అదంతా విధివశాత్తు ప్రాప్తించిందనీ, ఎవరు ఏ విధంగా అంచనాలు వేసినా, రూప్‌లాల్ టెక్స్‌టైల్ కంపెనీలో తన గుమాస్తా ఉద్యోగాన్ని ఎంత విశ్వాసనీయంగా నిర్వహిస్తున్నాడో ఆమెకు విశదీకరించాలనుకున్నాడు శర్మ.

నిజానికి తన బాధ్యతలూ, తలమీది యీ కణితీ క్రమంగా ఒకదాని కొకటి పోటీపడుతూ పెరిగినవి. నెలకు వందరూపాయిల జీతంతో ఆరంభమైన తన ఉద్యోగం, ఇప్పుడు నెలకు వెయ్యి రూపాయిల జీతానికి ఎగబాకింది. నిజానికి తను పనిచేసే కంపెనీవారి ఆదరాభిమానాల కారణంగానే స్టేట్స్‌లోని యీ గొప్ప హాస్పిటల్‌లో జేరగలిగాడు. తను స్టేట్స్‌కు వచ్చింది మొదలూ ఎగుమతుల విషయంగా ఏర్పడిన అనేక క్లిష్ట సమస్యలను పరిష్కరించి, తన కంపెనీకి ఎంతో మేలు చేశాడు. యీ విధంగా కంపెనీవారు తనకు ఖర్చు చేసిన దానికి అనేక రెట్లు వారికి లాభం కలిగే పనులు చేసి ఋణ విముక్తుడయ్యాడు.

"నీ యీ కణితి మాయం కాగానే నన్ను మరిచిపోతావు కదూ—మిస్టర్ శర్మా!" అన్నది మిస్ మెరిలిన్ ఒక కనుబొమ్మ పైకి జరుపుతూ.

ఆమెను మరిచిపోవటమా! ఈ యువతి మళ్ళీ తనను వేదిస్తున్నది. తన సహోద్యోగి ఉత్తమ గ్రంథంలోంచి చదివి తనకు చెప్పిన యీ విషయం శర్మకు జ్ఞాపకం వచ్చింది: 'ప్రియునికి బోధించిన అనురాగ పాఠాలను మరిపించగల శాస్త్ర సిద్ధాంతాన్ని ఎవరూ కనిపెట్టలేదు!'

"నన్ను మరిచిపోవటం, ఆ మాటకు వొస్తే యీ హాస్పిటల్‌నూ, డాక్టర్ను కూడా మరిచిపోవటం సామాన్యమైన విషయం. కాని మేము మాత్రం యీ జన్మలో మిమ్మల్ని మరిచిపోలేము. ఈ హాస్పిటల్ చరిత్రలో మీ పేరు సువర్ణాక్షరాలతో వెలిగిపోతూం టుంది!" అన్నది మిస్ మెరిలిన్.

మెరిలిన్‌కు మాట్లాడటం ఎంతో ఇష్టం. ఇదివర కెన్నడూ ఇంత మధురంగా మాట్లాడలేదు. శర్మ కాస్త తబ్బిబ్బయ్యాడు.




"గుడ్‌మార్నింగ్ మిష్టర్ శర్మా!" అంటూ డాక్టర్ హార్డ్‌స్టోన్ గదిలో ప్రవేశించాడు.

"గుడ్‌మార్నింగ్, డాక్టర్." అన్నాడు శర్మ యాంత్రికంగా.

డాక్టర్ హార్డ్‌స్టోన్ తత్తరపాటును అదుపులోకి తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూ శర్మ పక్కల దగ్గర కొద్ది క్షణాలు నిలబడ్డాడు. బలిపీఠానికి లాక్కుపోబడే పశువు వలె శర్మ డాక్టర్‌వైపు చూశాడు. చిన్నతనంనుంచీ తనతోపాటే పెరిగిన యీ కణితిని మర్నాడే యీ సర్జన్ శస్త్ర చికిత్స ద్వారా తొలగిస్తాడు.

"మీరు ఏమీ అనుకోకుండా వుంటే...." అని తన బట్టతల మీది ఊహాకేశాలను వేళ్లతో దువ్వుకుంటూ డాక్టర్ హార్డ్‌స్టోన్ నీళ్ళు నమిలాడు.

"అనుకునేందుకు ఏముంది డాక్టర్! బహుశా యీ ఆపరేషన్‌ను నేను తట్టుకోలేనేమో! ఆ విషయం చెప్పేందుకే వచ్చారా?" అని శర్మ ఒక గుటక మింగాడు.

మెరిలిన్ చిన్నగా సకిలించింది. డాక్టర్ కొలిచినవిధంగా నవ్వాడు.

"అది కానేకాదు మిస్టర్ శర్మా! అదేమీ కాదు. అలాటి ప్రమాదమేమీ జరగదనే మా మాట నమ్మండి. చెట్టు కొమ్మనుంచి పండు కోసినంత తేలిగ్గా మీ కణితిని తీసివేయగలం. మీ ప్రాణంలో ఒక చిన్న రేణువు కూడా గాయపడదు. నేను అడగదలుచుకున్నది ఏమంటే-మీరు కొద్దిరోజులు వేచివుండగలరా? మీ కంపెనీ మా దేశంలో వ్యాపారం చేస్తూ పెద్ద మొత్తాల్లో విదేశీమారకపు సొమ్ము సంపాయిస్తోంది. ఐతే మీరు కూడా వ్యక్తిగతంగా కొంత సొమ్ము సంపాయించుకోగలగడంలో తప్పేమీ ఉండదు కదా!" అన్నాడు డాక్టర్ హార్డ్‌స్టోన్.

"మీరు చెప్పింది నాకు అర్థం కావటం లేదు."

"అలాగా! మిస్ మెరిలిన్ మీకు చెప్పి వుంటుందనుకున్నాను. పోనీండి. మీ తలమీది కణితి ప్రపంచంలోకల్లా పెద్ద కణితి అనే సత్యాన్ని నిన్న మేము తెలుసుకున్నాము. ఇంతకు పూర్వం అబిసీనియన్ రాజవంశానికి చెందిన ఒకాయన కణితి పంధొమ్మిదో శతాబ్దానిదే ప్రపంచ రికార్డు. కాని మీ కణితి మరో ఘనపు అంగుళం జాస్తి. ఇప్పట్లో యింతకన్న పెద్ద కణితి ఉండే అవకాశాలు లేవని నా దృఢనిశ్చయం" అన్నాడు డాక్టర్ హార్డ్‌స్టోన్.

శర్మ తమాషాగా కనుగుడ్లు తిప్పి మౌనం వహించాడు.

"మిష్టర్ శర్మా! మీరు మా పేషెంట్‌గా ఉన్నందుకు గర్వపడుతున్నాము. అసలు విషయం చెప్పనీయండి. ఒక టి. వి.కంపెనీ వారు మీ కణితిని గూర్చిన టి.వి. ప్రోగ్రామ్ ప్రసారం చేయదలిచారు. మీరు సమ్మతిస్తేనే అనుకోండి. వారు మీకు బాగా ముట్టజెపుతారు. నన్ను అడిగితే మీరిందుకు ఒప్పుకోవటం మంచిదని సలహాయిస్తాను. మొదట్లో వెయ్యి డాలర్లు ఇస్తామన్నారు. 'అదేం కుదరదు మిష్టర్ శర్మ బడుగుదేశం నుంచి—ఎప్పుడూ క్షామమూ, వరదలూ మొదలైన బాధలతో సతమతమవుతూన్న దేశీయుని దీనస్థితిని ప్రసారం చేస్తున్నామనే అభిప్రాయం మీలో వుండవచ్చు. ఐతే

# నవలాయణం

బొమ్మలు * రచన

## శశిధర్



'జ్యోతి' పాఠకులకు దీపావళి శుభాకాంక్షలు.

'రామాయణం' అంటే రాముడు నడిచిన దారి అని అర్థమట. అలానే 'నవలాయణం' అంటే 'నవల నడిచిన తీరు' అనిగదా అర్థం. ఇంతకీ ఏ నవల, ఎవరు రాసిందీ, ఎటు నడిచిందీ, ఎవరికోసం వ్రాసిందీ తెలుసుకుందుకు మీరు ఏ వెండితెరకూ పరిగెత్తనక్కరలేదు. పక్క పేజీలు తిరగెయ్యండి ...

---

మిష్టర్ శర్మ మహారాజులూ, నైజాంలాంటి ప్రభువుల దేశంనుంచి వచ్చాడనే విషయాన్ని మీరు మరచిపోతున్నారు. నిజానికి అతను మంచి స్థితిలో వున్నాడు. మీ దేశీయుల ఎదుట ప్రపంచ రికార్డుగా వున్న తన కణితిని స్వల్ప మొత్తానికి ఎందుకు ప్రదర్శించాలి?' అని నేను వారించాను. చివరకు టి వి. వారు మీ ప్రతిఫలాన్ని ఐదువేల డాలర్లకు పెంచారు. అమెరికన్ స్టాండర్డు రీత్యా కూడా ఇది కొంచెం పెద్ద మొత్తమే! యి గొప్ప కణితిని కనుగొన్నందుకు నాక్కూడా కొద్దిమొత్తం లభిస్తుందనుకోండి'' అన్నాడు డాక్టర్ హార్డ్‌స్టోన్.

అనుకోని యీ అదృష్టాన్ని అర్థం చేసుకునేందుకు శర్మకు కొద్దిక్షణాలు అవసరమైనవి. 'ఐదు వేల డాలర్లు' అనే పదం కేవలం పదంగా కాకుండా, దానిబరువు హృదయంలోకి దిగబడేప్పటికి, శర్మ గుండె వేగంగా కొట్టుకోసాగింది.

ప్రపంచంలోకల్లా పెద్ద కణితి!

ఐదువేల డాలర్లు!

అనేక సంవత్సరాలుగా తనకు తెలియకుండానే ఇంతగొప్ప స్థానాన్ని తన కణితి సంపాయించిందనే సత్యం యీ క్షణానే తెలియ వచ్చింది.

''డాక్టర్! యీ 'ఆబూ'—మా కుటుంబంలో దీన్ని అలాగే పిలుస్తాము. మీకు అప్పగించబడింది. దీన్ని మీరు ఏవిధంగా ఉపయోగించినా నాకు అభ్యంతరం లేదు. దీన్ని ఎంతో జాగ్రత్తగా పోషించుకుంటూ వచ్చాను. యి నాటికి యీ కణితి నాకు కొంత మొత్తాన్ని సంపాయించి ఇస్తానంటే నాకు ఆక్షేపణ ఎందుకు?'' అన్నాడు శర్మ—చాలా రోజుల తరవాత చిరునవ్వు చిలకరిస్తూ.

## 2

డాక్టర్ హార్డ్‌స్టోన్‌తో కలిసి శర్మ టి. వి. స్టూడియోకి వెళ్ళాడు. అక్కడ ప్రొడ్యూసరూ, ఆయన సహాయకులూ శర్మకు ఎంతో గౌరవంతో, ఆదరణతో స్వాగతం యిచ్చారు.

''గ్రీన్ రూమ్‌కు ఇటురండి'' అని దేదీప్యమానంగా వెలిగిపోతున్న దారిలో ప్రొడ్యూసర్ వారిని నడిపించాడు. అనేకమంది స్త్రీ పురుషులు ఆశ్చర్యంతో తననే చూస్తూండటం గమనించిన శర్మ మనసు గర్వపడి, శరీరం గాలిబుడగవలె ఎంతో తేలికయినట్లనిపించింది. అనేక సంవత్సరాలుగా ఏదో గొప్పశాపాన్ని తన తలమీద మోస్తున్నాననే భావంపోయి, యీ కణితివల్ల తాను గర్వపడటం ఇప్పుడే జరిగింది శర్మ జీవితంలో.

గ్రీన్ రూమ్‌లో ఇద్దరు స్త్రీలు శర్మను సుఖాసనంమీద కూర్చోబెట్టి ఎంతో భక్తితో అతని కణితి మీద పౌడర్ చల్లి స్పష్టంగా కనిపించేట్టు చేశారు.

''మిష్టర్ శర్మా! ఇప్పుడు మీ యీ కణితి లైట్‌హౌసల్లే వెలిగిపోతుంది!'' అన్నది ఒకామె, మృదువుగా చిరునవ్వు నవ్వుతూ.

శర్మకు గుండెదడ ఆరంభమైంది. ఒక గొప్ప దేశంలోని ప్రజలకు తానిప్పుడు దర్శనమిస్తాడు. ప్రజలంటే శర్మకు మొదటి నుంచీ భయమే! మామూలుగా పెద్దమనిషిగా ఉన్నవాడు కూడా



అనగనగా విదేహ రాజ్యానికి రాజైన జనకుడు ఓరోజు యాగం కోసమని భూమి దున్నుతూ వుండగా, ఓ పెట్టె దొరికింది. అది తెరిచిచూస్తే అందులో 'చేత పెన్నుపట్టి' ఓ పాపవుంది. జనకుడు ఆ పాపకు సీత అని పేరు పెట్టి ఎంతో ప్రేమగా పెంచుతున్నాడు. చేతిలో పెన్నుతో దొరికింది గనక ఆపాప పెద్దయి ప్రముఖరచయిత్రి అవగలదని పండితవర్గమంతా ఆశీర్వదించారు. ఇది ఇలా ఉండగా....

---

గుంపులో చేరేప్పటికి విచిత్రంగా మారిపోయి అల్లరిచేస్తాడు. సినిమాలకు వెళ్లటం మానుకొని చాలా రోజులైంది. ఎందుకంటే — ఇంటర్‌వెల్‌లో హాలులో ఉండే జనమంతా తనే కణితివుదనే కన్ను వేసి, తను బాధపడేవిధంగా విమర్శించటం లాటి అనుభవాలు అనేకం!

టి. వి. ప్రొడ్యూసర్‌కు శర్మ మనస్సు అర్థమైంది.

"మిస్టర్ శర్మా! టి. వి. ప్రోగ్రామ్‌లో పాల్గొనటం తమకు ఇదే మొదటిసారి అనుకుంటాను. ఐతే అనేకమంది మిమ్మే చూస్తున్నారనే ఫీలింగ్ మీకు ఉండనవసరంలేదు. ఎందుకంటే దేశ ప్రజలందరికీ మీరు కనిపిస్తారేకాని, మీకు వాళ్లల్లో ఒక్కరు కూడా కనిపించరు. యీ ప్రోగ్రామ్‌ను ఫిల్మ్‌గాతీసి ప్రసారం చేయటంలేదు. నరానరి లైవ్‌గా ప్రసారం చేయబోతున్నాము" అన్నాడు ప్రొడ్యూసర్.

"హా! హా!" అని శర్మ నవ్వాడు.

అనేకమంది తనను చూడబోతున్నారు!

"మాట్లాడకుండా చిరునవ్వు నవ్వుతూ మీరు కూర్చోండి మిస్టర్ శర్మా! మాట్లాడవలసిందంతా నేనే!" అన్నాడు డాక్టర్ హార్ట్‌స్టోన్.

ఆ తరువాత శర్మను స్టూడియోలోకి తీసుకొని వెళ్లారు.

"డాక్టర్! నాదో చిన్నకోరిక. నా యీ కణితిని మొదటినుంచీ 'ఆబూ' అని పిలిచేవారు. అది చిన్నదిగా ఉన్నప్పుడు అందరికీ చిత్రంగా ఉండేది. పెరిగి పెద్దవుతూన్నకొద్దీ కొత్త కొత్త అనుభూతులకు దారితీసింది — భయం, ఆశ్చర్యం చివరకు హాస్యాస్పదం మొదలైనవి. ఇప్పుడిది జగత్ప్రసిద్ధం కాబోతోంది కదా! అందుకని దీని పాతపేరు 'ఆబూ'నే మీరు ఉపయోగించగోరుతాను. యీ 'ఆబూ'ను వేళాకోళంచేసి నన్ను వేధించిన వారందరూ ఇప్పుడు దీని కీర్తికి నోరు వెళ్లబెట్టాలి! మరో విషయం! యీ 'ఆబూ' అన్న కొత్తపదం ప్రపంచంలోని అన్నిభాషల్లోకీ చోటు చేసుకుంటుంది. యీవిధంగా యీ చిన్నపదం ప్రపంచ ఏకత్వానికి దోహదం చేస్తుంది" అన్నాడు శర్మ ఏకబిగిన. మెరిలిన్ బోధ తుచ తప్పకుండా అనుసరించాడు.

"అద్భుతం!" అన్నాడు డాక్టర్. "టి. వి. లో నేనా పేరు తప్పకుండా చెపుతాను....ఆబూ ....ఆబూ!...."

"మిస్టర్ శర్మా! అమెరికన్ ప్రజలు యీ క్షణంలో మిమ్మొక అద్భుత వ్యక్తిగా గుర్తిస్తారు" అన్నాడు సహాయకుడైన ఒక యువకుడు గౌరవంగా శర్మను స్టుడియోలోని ఒక సోఫాలో కూర్చోబెడుతూ. కళ్లు మిరుమిట్లుగొలిపే డజన్ లైట్లు శర్మమీద ఫోకస్ చేయబడినవి. శర్మ నవ్వాలనుకున్నాడు కాని, తనకు ఎదురుగా ఉన్న తెరమీద తననూ, డాక్టర్నూ, సహాయకుడైన యువకుణ్ణీ చూసి ప్రోగ్రామ్ ఆరంభమైనదని తెలుసుకొని మెదలకుండా కూర్చున్నాడు.

ఆ తరువాత కొన్ని నిమిషాలపాటు తన తలను డాక్టర్‌కు అప్పగించి, ఎదురుగుండా ఉన్న తెరమీది తన బొమ్మను చూసుకుంటూ, మురిసిపోతూ కూర్చున్నాడు శర్మ.

ఆ యువకుడికీ, డాక్టర్‌కూ సంభాషణ ఆరంభమైంది. శర్మ తలమీది కణితిని గూర్చి డాక్టర్ మాట్లాడసాగాడు. ఏ విధంగా శాస్త్రీయవిజ్ఞానం యీ కణితిని గూర్చి పరిశోధిస్తున్నదో, దీన్ని గూర్చి సామాజికులు ఏయే విధంగా అభిప్రాయపడుతున్నారో మొదలైన విషయాలను గూర్చి డాక్టర్ చెప్పాడు.

"అనేక టిష్యూలు ఒకచోటజేరి, కణితిని పెంపొందిస్తవి. ఎందుకు ఇలా జరుగుతున్నదో సరిగా తెలియదు" అంటూ డాక్టర్ తళతళ మెరిసే పెన్‌తో శర్మ కణితిమీద చిన్న చిన్న దెబ్బలు వేశాడు.

ఏదో తెలియని గొప్ప రహస్యం!

శర్మ తలమీది వెంట్రుకలు నిక్కబొడుచుకున్నావి!

"శరీరంలోని యీ కణితిని గూర్చి ఇంకా నిశ్చయంగా తెలుసుకోవలసి ఉన్నది. శరీరంలోని అనేక భాగాలు ఏయే విధానంలో పనిచేస్తూంటవో, ప్రకృతి ఏమేమి ఉద్దేశించిందో నిశ్చయంగా తెలుసుకునేందుకు ఇప్పటి శాస్త్రజ్ఞానం చాలదు. లేదా ఏదో చిత్రమైన మార్పుల కారణంగా యీ కణితి ఏర్పడి ఉండవచ్చు. ఏది ఏమైనా మిస్టర్ శర్మ తలమీది యీ కణితి — శాస్త్ర పరిశోధకులు ఇంకా చీకట్లోనే తడుములాడుకుంటున్నారనే సత్యాన్ని నిరూపిస్తున్నది. ఇది శాస్త్ర విజ్ఞానంమీద తిరుగుబాటు!"

"హా! హా!" అని శర్మ నవ్వాడు.

తన యీ కణితి ఒక విప్లవం! ఇది శాస్త్రజ్ఞానానికి ఒక సవాల్!

శర్మ సకిలింపుకు డాక్టర్ హార్ట్‌స్టోన్ చలించి రెండు అడుగులు వెనక్కు జరిగాడు. ఐతే సహాయకుడు చాలా తెలివిగా సర్దుబాటు చేశాడు.

"డాక్టర్! మిస్టర్ శర్మ నవ్వు చాలా సమయోచితంగానూ, ప్రాముఖ్యంగానూ ఉన్నదని మీరు భావించరా? నిజానికి ఆ నవ్వు




....దశరథుడనే మహరాజుకు రాముడు, లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నుడు అన్న నలుగురు కొడుకులు ఉన్నారు. దశరథుడికి ఓ బ్రహ్మాండమైన ప్రెస్సు ఉండేది. దశరథుడి సంపాదకత్వంలో ఓ మాసపత్రిక వెలువడేది. తన కొడుకులికికూడా ప్రెస్సు పనుల్లో తర్ఫీదు ఇవ్వడం మొదలెట్టాడాయన. మిగతా అందరూ కంపోజింగు, ప్రూఫురీడింగు సెక్షన్‌లలో శ్రద్ధచూపిస్తే, రాముడుమాత్రం సంపాదకత్వంలో ఇంట్రస్టు చూపించేవాడు. కాలం ఇలా గడిచిపోసాగింది. అందరూ పెరిగి పెద్దవారవసాగారు... పోతే....

---

ఆ కణితే నవ్విన నవ్వుగా నాకు అనుపిస్తున్నది. మన శాస్త్ర విజ్ఞానాన్ని ఆ నవ్వు హేళన చేస్తున్నదని నా అభిప్రాయం!" అన్నాడు సహాయకుడు.

"మీ అభిప్రాయం సమంజసమైనదిగానే వుంది. ఐతే కణితిని గూర్చిన శాస్త్రజ్ఞానం మరీ గాఢాంధకారంలో కొట్టుమిట్టాడటం లేదు. కణితులు రెండు రకాలు. నియోప్లాస్టిక్ కాని అసత్యపు కణితులు; నిజమైన నియోప్లాస్టిక్ కణితులు. ఈ భ్రమ కలిగించేవాటిని గూర్చి మనం తెలుసుకోగలిగాం. కాని నిజమైన కణితుల్ని గూర్చి యింకా పరిశోధించవలసివుంది. మిష్టర్ శర్మ కణితి నిజమైన కణితితెగకు చెందింది. ఇలాటి కణితి సంపొందటాన్ని నిరోధించలేక పోతున్నాము!" అన్నాడు డాక్టర్.

నిజమైన కణితి! నిరోధించలేని పెరుగుదల! శర్మ తన చేతితో తల తడుముకున్నాడు. డాక్టర్ ఆ కణితి తన స్వంతమన్న విధంగా దానిమీద చిన్నచిన్న దెబ్బలువేస్తూ వాగుతూన్నప్పటికీ, యీ గొప్పకణితి తన స్వంతమేననే విషయాన్ని శర్మ మాటిమాటికీ జ్ఞాపకం చేసుకుంటున్నాడు. ఈ సత్యాన్ని అమెరికన్‌లకు తెలియ చెప్పాలి. శర్మ మరోసారి తన చేతిని తలమీదికి పోనిచ్చాడు.

ఆ కణితిని 'అబూ!' అని పిలవాలానే శర్మ కోరిక డాక్టర్‌కు జ్ఞాపకం వచ్చింది.

ప్రోగ్రామ్ ముగిసే సమయంలో డాక్టర్ హార్డ్‌స్టోన్, సహాయకుడు ప్రపంచంలోకల్లా నిజమైన పెద్దకణితికి అధిపతి ఐన శర్మను అభినందిస్తూ హస్తచాలనం చేశారు.

"మిష్టర్ శర్మా! నిన్ను చూసి మీ దేశమే గర్వపడుతోంది. మిమ్ము 'అబూ మనిషి!' అని పిలవటం సమంజసంగా వుంటుందను కుంటాను" అన్నాడు సహాయకుడు

తన దేశానికే గర్వకారణం! ఈ గొప్ప విషయాన్ని తన దేశీయులు ఏనాడైనా గుర్తించారా? శాస్త్రానికే తెలియరానిది, అద్భుతమైనది, విప్లవ కారణమైనది, నిరోధించలేనిది యీ కణితి! 56 కోట్ల మంది ప్రజల్లో ప్రకృతి యీ కణితిని పెంచేందుకు తన తలనే ఎన్ను కున్నది. ఎంత అదృష్టం!

స్టూడియోలోంచి బైటికి వస్తుండగా ఒక గుంపు శర్మను ముట్టడించింది. ఫ్లాష్‌లైట్లు వెలిగిపోతున్నవి.

"ఏమిటి ఇదంతా?" అన్నాడు శర్మ తన అంగరక్షకులతో.

"మీరేమీ గాబరాపడకండి మిష్టర్ శర్మా! ఇలాటి సందర్భాలను వార్తాపత్రికలు ఉపయోగించకుండా ఉండలేవు" అన్నాడు డాక్టర్ హార్డ్‌స్టోన్.

"నాకు తెలుసు" అన్నాడు శర్మ "వాళ్ళు ప్రతిఫలం ముట్ట జెపుతారా?"

"ఉహుం. మీరిప్పుడు పబ్లిక్‌న్యూస్. తమ పాఠకులకు తెలియ జెప్పాల్సిన బాధ్యత వార్తాపత్రికలకు వున్నది. అందుకని అన్ని పత్రికల్లోనూ తమ బొమ్మ వేసి తీరాలి....నాకు ఇప్పుడొక విషయం గుర్తువొస్తోంది. 'హాలోకాస్ట్' అనబడే పెద్ద సర్క్యులేషన్ వున్న వారపత్రిక తమతో ప్రత్యేకమైన ఇంటర్‌వ్యూ కోరింది. వారు ప్రతి ఫలం ముట్టజెపుతారు" అన్నాడు డాక్టర్ హార్డ్‌స్టోన్.

## 3

"నేను ఎంత ఉద్వేగాన్ని పొందాను!" అంటూ మిస్ మెరిలిన్ శర్మకు ఎదురువెళ్ళింది.

"మీరు నమ్ముతారో లేదోకాని—ప్రోగ్రామ్ జరుగుతున్నంత సేపూ గాలి పీల్చటం కూడా మరిచిపొయ్యాను! మీరు ఎంత హుందాగా వున్నారని! మొఘల్‌చక్రవర్తి కిరీటాన్ని ధరించిన విధంగా తోచింది. మిమ్ము ఆ భంగిమలో కూర్చోబెట్టి, సమయోచితంగా మీ చేత నవ్వించిన డైరెక్టర్ అభినందనీయుడు" అన్నది మిస్ మెరిలిన్.

"ఏ డైరెక్టరూ నాకేమీ చెప్పలేదు. నా అంతట నేనే నవ్వాను!" అన్నాడు శర్మ తొందరపాటును సూచిస్తూ.

"మిష్టర్ శర్మా! మీరు అత్యద్భుతవ్యక్తి! అంటే మీకు రిహార్సల్స్‌లాటివి కూడా జరగలేదన్నమాట!"

"అలాటిదేమీలేదు. అప్పటికప్పుడు అంతా జరిగిపోయింది. నన్ను నమ్మండి" అన్నాడు శర్మ.

"ఈ విషయం నమ్మశక్యం కాకుండా వుంది!"

ఆ రాత్రి శర్మ తన డైరీలో యిలా రాసుకున్నాడు:


'జ్ఞాపకం ఉంచుకోవలసిన రోజు. మొట్టమొదటిసారి టి.వి.లో పాల్గొని నా అంతట నేనే నవ్విన సుదినం. కవులు ఎలా ఉత్తేజితులవుతూ ఉంటారో నాకిప్పుడు అర్థమైంది. తెలివిగల మిస్ మెరిలిన్ అన్నట్లుగా అనుకోకుండానే నేను నవ్విన నవ్వు ఈ కోవకు చెందిందే. గొప్పవారి గుణగణాల్లో ఇది ఒకటి.'

మర్నాడు చెప్పిన సమయానికి ఒక ముసలామె, ఒక పడుచు పిల్లతో శర్మను కలుసుకున్నది.

"హాలోకాస్ట్ నుంచి వొస్తున్నాము. నా పేరు మిసెస్ యంగ్ హస్బెండ్. ఈమె మిస్ చిచి."

మిస్ చిచి దేవకన్య నవ్విన విధంగా నవ్వింది.

సీత పెరిగి పెద్దదవుతున్న కొ మామూలు ఆటలమీద శ్రద్ధ చూపించేది కాదు. అందరూ ఆడుకొంటూంటే తనుమాత్రం పత్రికలకి ఉత్తరాలు, ంటా వార్పులూ, చిన్నచిన్న కథలూ, నవలలూ రాసుకుంటూండేది. కొండొకచో రేడియోలకు మీరుకోరిన పాటలకుకూడా రాస్తూ వుండేది....ఓరోజు తెలవారుఝామున నిద్రలేస్తుండగానే సీత ఓ గదిలోకెళ్ళి తలుపులవీ వేసేసుకొని ఓ బ్రహ్మాండమైన 'నవల రాయడం మొదలెట్టింది. పైనుండి దేవతారచయిత్రులందరూ దీవెనల వర్షం కురిపించారు. నవల పూర్తిచేసిగానీ గది తలుపు తీయలేదు సీత తల్లి....ఆ తర్వాత....



"నేను సిద్ధంగా వున్నాను. మనం ఆరంభించవొచ్చు. హా! హా!" అన్నాడు శర్మ.

స్త్రీలకు సోఫా చూపి వాళ్ళకు ఎదురుగా శర్మ కూర్చున్నాడు.

మిసెస్ యంగ్‌హస్బెండ్ టేప్‌రికార్డర్ ఆన్ చేసింది.

"మిష్టర్ శర్మా! మీ తలమీది సుప్రసిద్ధమైన కణితి తాలూకు శాస్త్రీయ దృక్పథంలో మాకు ఇంటరెస్ట్‌లేదు. ఆ 'ఆబూ'ను గూర్చి డాక్టర్ హార్డ్‌స్టోన్ విశదీకరించారు. ఆబూ తాలూకు మనస్తత్వాన్ని గూర్చీ, మానవతను గూర్చి మాత్రమే తెలుసుకోదలిచాము. మిష్టర్ శర్మా! మీరు జగత్ప్రసిద్ధు వుతారని ఎప్పుడన్నా కల కన్నారా?" అన్నది మిసెస్ యంగ్‌హస్బెండ్.

జగత్ప్రసిద్ధం! ఆ మాట వినగానే శర్మ ఒక గుటక మింగాడు. నిజానికి ప్రపంచాన్ని ఎదుర్కోలేక, సాధ్యమైనంత వరకూ దాక్కోవేందుకే తాను ఇన్నాళ్ళూ ప్రయత్నిస్తున్నాడు. ఒకోసమయంలో ఆత్మహత్య చేసుకోవాలనే తలపు కూడా కలుగుతూండేది.

"మిష్టర్ శర్మా! గొప్పవాడైన ఇండియన్ సంభాషణలో పాల్గొనేందుకు కొంచెం సిగ్గుపడుతూంటాడని మా అనుభవం చెపుతోంది. ఐతే ఒకసారి సంభాషణ ఆరంభమైతే ఆ వ్యక్తి నిస్సందేహంగానూ, ధైర్యంగానూ సంభాషణ సాగిస్తాడు. మీరు ఈ రివాజును అనుసరించగలరని నా నమ్మకం."

శర్మ మొహంలోకి కాంతి వొచ్చింది. నవ్వాడు.

"మిసెస్ యంగ్‌హస్బెండ్! మా దేశంలో ఒక సామెత వున్నది! తులసిమొక్క మొలవగానే తన సుగంధాన్ని నలుదిశలా వెదజల్లుతుంది....సారీ! 'తులసి' అంటే బహుశా మీకు తెలియదనుకుంటాను. అదే గొడవ. అందుకనే మీకు అర్థంకాదు. పోనీండి.... ఐతే నేను గొప్పవాణ్ణి అవుతాననేది నా చిన్నతనంలోనే రుజువైంది. నేను పుట్టిన వారానికి ఒక తాచుపాము నా తలమీద గొడుగల్లే తన పడగ విప్పి నాట్యమాడింది!" అన్నాడు శర్మ.

మిసెస్ యంగ్‌హస్బెండ్ కళ్ళు పెద్దవిచేసి తమాషాగా తిప్పింది.

"హో! హో!" అని నవ్వి శర్మ సాగించాడు: "ఎవరి తలమీద తాచుపాము పడగ విప్పుతుందో ఆ వ్యక్తి మహారాజు అవుతాడని మా దేశీయుల నమ్మకం. నేను కూడా మహారాజునే అయుండవలసింది. ఐతే ఇండియా మహారాజుల్ని తుడిచిపారేసి మహారాజరికం లేకుండా చేసింది. ఐనప్పటికీ నా మహారాజు యోగాన్ని నాశనం చేయలేకపోయింది. కనుకనే యీ 'ఆబూ' కిరీటమల్లే నా తలను అలంకరించింది. ఈ కణితి రహస్యం ఇది!"

"మిష్టర్ శర్మా! మమ్మ ఆశ్చర్యంలో ముంచివేశారు. మీ తలమీది యీ కణితి సాధారణమైనదీ, ప్రమాదవశాత్తూ సంభవించింది కాదనీ అంటారు!" అన్నది మిసెస్ యంగ్‌హస్బెండ్, శర్మకో సిగరెట్ అందిస్తూ.

"థాంక్స్, నేను కాల్చను. నిజానికి పరమపవిత్రమైన యీ 'ఆబూ'ను కాపాడేందుకు నేను చాలా నిష్టతో వుంటున్నాను" అన్నాడు శర్మ సిగరెట్ వైపు కొరకొరా చూస్తూ.

"మా పాఠకులు ఆశ్చర్యపోతారని నేను చెప్పగలను. మీ కణితి దేవతల ప్రసాదమని నా అభిప్రాయం" అన్నది మిసెస్ యంగ్‌హస్బెండ్.

"మిసెస్ యంగ్ హస్బెండ్! మీరు సరిగ్గా గ్రహించారు" అన్నాడు శర్మ.

"థాంక్యూ మిష్టర్ శర్మా! ఇప్పుడు మీ తలను ఫోటో తీసుకునేందుకు మాకు అనుమతి ఇవ్వండి."

"తప్పకుండా" అని శర్మ తలను ఒకటి రెండుసార్లు కదిలించి మొహం చేటంత చేసుకున్నాడు.

ఇంతవరకూ యీ సంభాషణను వింటూ కూడా ఎలాటి ఇంటరెస్టు చూపని మిస్ చిచి, సిగరెట్ పొగలను కప్పువైపు పంపుతూ, 'ఆబూ' ఎంత గొప్పదో కూడా లెక్కచేయకుండా కూర్చున్నదల్లా, లేచి నిలబడి, తన శరీరం మీద పైభాగాన వున్న గుడ్డలను తొలగించసాగింది.

"ఏం చేస్తున్నదీమె!" అంటూ శర్మ కళ్ళు మూసుకున్నాడు. రొమ్ములమీద ఎలాటి ఆచ్ఛాదనా లేకుండా మిస్ చిచి శర్మ తల వెనుక భాగాన వొంగి నిలబడింది.

ఆబూ పవిత్రతను గూర్చి తాను తెలియజెప్పినా, మిస్ చిచి ఎందుకు యీ విధంగా ప్రవర్తిస్తున్నదో శర్మకు అర్థమవలేదు.

శర్మ షాక్ అయి, చప్పునలేచి నిలబడాలనుకున్నాడు. అలా చేస్తే తన నెత్తిమీదనే ఆనీ ఆననట్లుగా ఉన్న మిస్ చిచి వక్షోజాలను ఢీకొనవలసి వొస్తుందని సందేహించాడు.

"మిసెస్ యంగ్ హస్బెండ్! యీ విధంగా మీరు ఫోటోలు తీసుకునేందుకు నేను సమ్మతించను. నా యీ 'ఆబూ'ను మీరు ఎన్ని కోణాలనుంచి, ఎన్ని ఫోటోలైనా తీసుకోవచ్చు. కాని యీ బాక్‌గ్రౌండ్‌లో మాత్రం కాదు!" అని శర్మ గోలపెట్టాడు.

"చూడండి మిష్టర్ శర్మా! మిస్ చిచి చాలా అందగత్తె. లలితకళలకు పుట్టినిల్లామె. మా ఎడిటర్ యీ బొమ్మకు ఒక వెరైటప్ ఆలోచించి ఉంచాడు. టాప్ లెస్‌కు ఎదురుగా టాప్! ంచి



తన కూతురు 'ప్రొద్యూస్' చేసిన నవలారత్నాన్ని చూసి కొంచెం ఆశ్చర్యపోయి బోలెడంత ఆనందపడిపోయాడు జనకుడు. అపుడే ఆయనకో చురుకైన ఆలోచనకూడా వచ్చింది. పండితగోష్ఠి జరిపి, మునీశ్వరులసైతం పిలిపించి "అమ్మాయికెలాగూ పెళ్ళి ఈడు వచ్చింది గనుక, స్వయంవరం జరిపించాలి గనక....ఈ బ్రహ్మాండమైన నవలను మోయగలిగిన వాడికిచ్చి పెళ్ళి చేద్దామనుకుంటున్నా సీతని" అన్నాడు. "లెస్స....లెస్స....అంతేకాదు....దీన్ని మోయగల్గి, నవలగా పబ్లిషు చేయగలగాలి....వీలుంటే సినిమాగా తీయగల తాహతుండాల" అన్నారు పెద్దలు. స్వయంవర ప్రకటన అన్ని పత్రికల్లోనూ వచ్చేసింది. అందరికీ ఆహ్వానాలు అంది పోయాయి....

బాగా కుదిరిందో చూడండి! యీ సంవత్సరంలో ఇంతకన్న గొప్ప రైటప్ ఉండబోదు!" అన్నది మిసెస్ యంగ్ హస్బెండ్.

"ఐతే....కాని...." అని శర్మ నీళ్లు నమిలాడు?

"ఈ బొమ్మ చూసిన మా పాఠకులు దానికింద నేను రాసిన యీ వ్యాసాన్ని ఎంతో ఉత్సాహంతో చదువుతారు. ఆ బొమ్మ లేకుంటే వ్యాసం ఎవరూ చదవరు. కేవలం మీ తలమాత్ర మే ఫోటో తీసి అచ్చువేస్తే నూటికి అరవై మంది మాత్రమే వ్యాసం చదువుతారు. పాఠకుల మనస్తత్వం బాగా తెలిసిన మా అంచనాలు ఇవి. పరిస్థితుల్ని ప్రశాంతంగా అర్థం చేసుకోండి. మీ గొప్పతనం, మీ దేశపు గొప్పతనం ఇందులో ఇమిడి ఉన్నవి. మీ యీ అత్యున్నత స్థానాన్ని యీ ప్రపంచం గుర్తించితీరాలి అని మీరు కోరరా?" అన్నది మిసెస్ యంగ్హస్బెండ్

"నా దేశ ప్రతిష్ఠ విషయంగా నేను త్యాగంచేస్తాను. ఐతే నన్ను కళ్లు తెరవని మాత్రం అడక్కండి" అన్నాడు శర్మ

"మీ పవిత్ర భావాలను అభినందిస్తున్నాను. ఐతే మీరు కళ్లు మూసుకుంటే, ఆయా కారణాలను విశదీకరిస్తూ రెండు మూడు పంక్తులు రాయవలసి ఉంటుంది. అప్పుడు వ్యాసంలోని ఇంటరెస్ట్ కుంటుపడుతుంది. మిష్టర్ శర్మా! మీరు విజ్ఞులు. మిస్ చిచికి లేని సిగ్గు మీ కెందుకు? ఈ ప్రత్యేకమైన ఇంటర్వ్యూకు మేము ప్రతిఫలం ఇస్తునాము. ఈ ఫోటో తీసుకొని మిమ్ము బాధించినందుకు మరి కొంత ముట్టజెపుతాము" అన్నది మిసెస్ యంగ్హస్బెండ్.

శర్మ కళ్లార్పి, తనకేపీ పట్టనట్లు కళ్ళు తెరచి కూర్చున్నాడు.

మిసెస్ యంగ్ హస్బెండ్ కొన్ని స్నాప్ షాట్స్ తీసుకున్నది.

మిస్ చిచి బట్టలు వేసుకుంది. తొందర తొందరగా శర్మ వారికి వీడ్కోలిచ్చాడు. మిస్ చిచి ఒక చిలిపి నవ్వు నవ్వి, సిగరెట్ తాగుతూ గుడ్బై చెప్పింది.

4

మర్నాడు ఉదయం శర్మ హోలోకాస్ట్ పత్రిక చూశాడు. ఆ బాక్గ్రౌండ్లో తన తలమీది కణం వెలిగిపోతున్నట్లు తోచింది.

"గుడ్మార్నింగ్ మిష్టర్ శర్మా!" అంటూ మిస్ మెరిలిన్ ప్రవేశించింది.

"గుడ్మార్నింగ్ మిస్ మెరిలిన్! యీ వారం హోలోకాస్ట్ చూశారా?" అన్నాడు శర్మ.

మిస్ మెరిలిన్ జవాబు చెప్పకుండా కిటికీ తెరలను తొలగించ సాగింది.

"మెరిలిన్!"

"మిస్ మెరిలిన్ అని పిలవండి—" అన్నదామె విసురుగా.

శర్మ కొంచెం షాకయ్యాడు. హోలోకాస్ట్ పత్రికను మెరిలిన్కు అందిస్తూ అమాయకంగా "ఇది చూడండి" అన్నాడు శర్మ.

"నేను చూశాను లెండి" అన్నది మెరిలిన్ కంఠస్వరాన్ని కాస్త కఠినపరుస్తూ.

శర్మకు ఏమనేందుకూ తోచక వికృతంగా దగ్గాడు.

హఠాత్తుగా మిస్ మెరిలిన్ శర్మవైపు తిరిగి అరిచింది.

"మిష్టర్ శర్మా! మీ దుష్టత్వం సంగతి నాకు తెలుసు. ఐతే ఆ దుష్టత్వం హాస్యాస్పదపు సరిహద్దులు దాటిందని మాత్రం తెలియదు. ఈ పత్రిక యీ బొమ్మ వేసి, మిమ్మొక హాస్యగాడుగా చెయ్యటమేగాక, మీ నోట వచ్చిన మాటల్లోని అర్థరాహిత్యాన్నీ, హాస్యాస్పదతనూ గ్రహించారా? ఏమిటీ—మీ 'ఆబూ'కు అద్భుతశక్తులు ఉన్నవా? మీరు దీన్ని ఎంతో భక్తితో, నిష్ఠతో, క్రమశిక్షణతో పెంచారా? ఇవాళ ఉదయం నలుగురు టెలిఫోన్ చేశారు—మీరు వారి చేతులు చూసి హస్త సాముద్రికం చెప్పగలరేమో అడిగారు; అప్పుడప్పుడు మీ 'ఆబూ' వజ్రంవలె స్వయం ప్రకాశితం అవుతుందా అని అడిగారు; యోగాభ్యాసంమీద ఒక అరగంట ఉపన్యాసం ఇస్తారా అని అడిగారు. బీర్ ఓన్లీ డ్రింకర్స్ క్లబ్లో 'ఆబూ-యోగాభ్యాసం' అనే విషయంమీద వాళ్ళకో ఉపన్యాసం కావాలట!"

"దానికేముంది! నేను ఉపన్యాసం ఇవ్వగలను. మాటలకు వెతుక్కోవలసిన పనిలేదు. నేను ఏదో తరగతి చదువుతుండగా 'స్త్రీ-పురుషుడు' అనే విషయంమీద ఉపన్యాసం దంచి పారేసి ప్రథముడుగా ఎన్నికయాను. ఆ సమయంలో నా యీ 'ఆబూ' చాలా చిన్నది...."

శర్మ మాటకు అడ్డం వొచ్చి "మీ ఉపన్యాస కౌశలాన్ని నేను శంకించటం లేదు" అన్నది మిస్ మెరిలిన్.

మెరిలిన్ ముఖంలోకి చూసిన శర్మ ఉత్సాహం సగం చచ్చింది.

"ఏదో సందర్భం వొచ్చింది కనుక మీకు చెప్పాను కాని, ఉపన్యాసా లివ్వటంలో ప్రథముడుగా వొచ్చానని నే నింతవరకూ ఎవ్వరికీ చెప్ప లేదు" అన్నాడు శర్మ మన్నింపు కోరే కంఠస్వరంతో.



లంకా నగరాధిపతి, 'రాక్షస' పత్రిక సంపాదకుడూ అయిన రావణాసురుడు ఈ వార్తవిని స్వయంవరానికి వచ్చాడు. ఆయన చాలాకాలంగా సీత గురించి వినివున్నాడు. మిగతా పత్రిక లన్నింటికీ కథలూ నవలలూ పంపినా, సీత ఎందుకో రావణుడి పత్రిక్కి ఏవీ పంపేదికాదు. (రెమ్యూనరేషను సక్రమంగానే ఇచ్చేవాడు పాపం!)....స్వయంవరంలో నవల ఎత్తబోయేముందు మొదటిపేజీ చదివాడు రావణుడు. అంతే....అదే.అతడు చేసిన పొరపాటు. కళ్ళు తిరిగినంత పనయి, విఫలుడయి తన సీటుకి తిరిగొచ్చి కూచున్నాడు. "ఈ నవల పబ్లిషుచేసినవాడు బతికి బాగుపడ్డవే" అనుకున్నాడు.... ఆతర్వాత

"నేననే విషయం ఏమ. మీ యీ 'ఆబూ' మీద చేసే వ్యాపారాన్ని నిజాయితీగా చేయదలిచారా, లేక ఇతర విధానాల్లో సాగించదలిచారా. ఇప్పుడే ఒక నిర్ణయానికి రావటం మంచిది."

"నాకు బాగా అర్థం కాలేదు. యీ 'ఆబూ'ను ఎవరు కొంటారు?" అన్నాడు శర్మ

"అమ్మటం కొనటం కాదండీ. యీ 'ఆబూ'ను మీరు ఏ విధంగా ఉపయోగించదలిచారు? మూడు మార్గాలున్నాయి; ఒకటి—మీ 'ఆబూ'కు అత్యద్భుత శక్తులున్నవని చెప్పుకోవచ్చు. యోగాన్ని గూర్చి, మోక్షాన్ని గూర్చి చెప్తూ, మీ 'ఆబూ'ను వాటికి జోడిస్తూ ఉపన్యాసాలు ఇవ్వవచ్చు. అనేకమంది శిష్యుల్ని స్వీకరించి త్వరలోనే కోటీశ్వరులు కావచ్చు రెండు: ఎవర్నీ మోసగించకుండా న్యాయసమ్మతంగా లభ్యమైన స్వీకరించవొచ్చు—ప్రపంచంలోకల్లా పెద్ద 'ఆబూ' యజమానిగా మీకా హక్కు ఉన్నది. మూడోది—ఇదివరకే నిర్ణమైన విధానంలో ఆపరేషన్ ద్వారా 'ఆబూ'ను తొలిగించుకొని మామూలు వ్యక్తిగా మీ దేశానికి తిరిగిపోవచ్చు" అన్నది మెరిలిన్ ఒక్క బిగిన.

"ఆ ఆపరేషన్ విషయమే మరిచిపోయాను సుమా—మిస్ మెరిలిన్" అన్నాడు నిట్టూర్పు విడుస్తూ.

"నేనూ అదే అనుకున్నాను. అందుకు మిమ్మల్ని తప్పుపట్టనవసరంలేదు. మీ స్థానంలో నేను ఉంటే నేనూ అలాగే ప్రవర్తించి ఉండేదాన్ని. ఐతే మీ వలె నా ఆత్మగౌరవాన్ని గాలికి వొదిలేసేదాన్ని కాదు. సరైన న్యాయమైన విధానాల్ని 'ఆబూ'కు వసూలు చేసుకునే దాన్ని. కాని మీ వలె బజారుముండ వక్షోజాల బాక్‌గ్రౌండ్‌తో ఆబూను ఫొటోలు తీయించుకునేదాన్ని కాదు."

"బజారుముండ! మిస్ చిచి అంత మోసపూరితం" అన్నాడు శర్మ.

"అయితే ఆమెను గురించి తమ అభిప్రాయం ఏమిటి?"

"మిసెస్ యంగ్ హజ్బండ్ చెప్పినదాన్నిబట్టి మిస్ చిచికి లలిత కళలతో సంబంధాలు ఉన్నవని భావించాను!" అన్నాడు శర్మ.

"మీరు అనుకున్నారు! మీ 'ఆబూ'ను చూసి మూర్ఛపర్యంతమై దాని మీది భక్తితో జీవితంలో మొట్టమొదటిసారి మిస్ చిచి తన వక్షోజాలను ప్రదర్శించి లలితకళను ఉద్ధరించిందని మీరు అనుకున్నారు!" అన్నది మెరిలిన్ హాస్యధోరణిలో.

శర్మ పెదవులు తడుపుకొని తల వొంచుకున్నాడు.

"మిస్టర్ శర్మా! మీ తల మీద పీఠం వేసుకొని కూర్చోవటం కన్నా 'ఆబూ' మీకు ఏ విధంగానూ ఇప్పట్లో హాని చేయదని డాక్టర్ల నిశ్చితాభిప్రాయం. అందుకని యీ ఆపరేషన్‌ను మరి కొన్నాళ్ళు వాయిదా వేసి సక్రమ మార్గంలో మీరు కొంత సంపాయించటంలో తప్పేమీ లేదు" అన్నది మెరిలిన్ విశదీకరిస్తూ.

శర్మ జేబురుమాలుతో మొహం కప్పుకొని "మిస్ మెరిలిన్! మీరు నా కళ్ళు తెరిపించారు" అన్నాడు.

"అలాగా? ఐతే కళ్ళు చూపండి" అన్నది మెరిలిన్ మృదు మధుర స్వరంతో.

"నా జన్మంతా మీకు కృతజ్ఞుణ్ణిగా ఉంటాను మిస్ మెరిలిన్!"

"మిస్ మెరిలిన్ అనక్కర్లేదండీ!"

"మరి?" అన్నాడు శర్మ జేబురుమాలు తియ్యకుండానే.

"మెరిలిన్ అంటే చాలు."

మెరిలిన్ శర్మ దగ్గరకు వొచ్చి, నాజూగ్గా జేబురుమాలు తొలిగిస్తూ "మీరు ఎంత అమాయకులండీ!" అన్నది బుజ్జగిస్తున్నట్లు.

## 5

అంత జన సమ్మర్దం లేని వీధిలోని ఒక చిన్న ఇంటికి మారాడు శర్మ. మెరిలిన్ యీ ఏర్పాటు చేసింది.


యునైటెడ్ స్టేట్స్ మెడికల్ ఎసోసియేషన్‌వారు శర్మ 'ఆబూ'ను తమ విద్యార్థులకు చూపేందుకుగ్గాను నెల రోజులకు బుక్ చేసుకున్నారు. ప్రతి రోజూ శర్మ సుఖాసీనుడై ఆరు గంటలసేపు కూర్చొని తన 'ఆబూ'ను ప్రదర్శిస్తూ ఉండాలి.

విద్యార్థుల గుంపుకు నాయకుడుగా ఉన్న ఒక మెడికల్ ప్రొఫెసర్ "డాక్టర్ హార్డ్‌స్టోన్ కనిపెట్టిన కణితి యజమానులు మీ రన్నమాట!" అని ఆశ్చర్యాన్ని వెలిబుచ్చాడు.

"మీరు పొరబడుతున్నారు. డాక్టర్ హార్డ్‌స్టోన్ కనిపెట్టిందేమీ కాదు. నేను శర్మను. ఈ కణితి నా స్వంతం. అందుకని మీరు దీన్ని 'హార్డ్‌స్టోన్ కణితి' అని పిలవకండి! 'శర్మా కణితి' అనే పిలవండి. 'కణితి' అని కూడా అనవద్దు. దీని ముద్దుపేరైన 'ఆబూ' అనే పదాన్నే ఉపయోగించగోరుతాను" అన్నాడు శర్మ.

"మిష్టర్ శర్మా! సాధారణ సంభాషణలో 'శర్మా ఆబూ' అని అంటాము. కాని శాస్త్రీయంగా దీన్ని 'హార్డ్‌స్టోన్ కణితి' అనే వ్యవహరిస్తాము! 'హావేస్ తోకచుక్క' అని అది కనిపెట్టిన వ్యక్తి పరంగా వ్యవహరించినట్లు!" అని ఆ ప్రొఫెసర్ విశదీకరించాడు.

ప్రతి రోజూ అనేకమంది డాక్టర్లూ, విద్యార్థులూ శర్మ 'ఆబూ'ను చుట్టు ముట్టుతూనే ఉన్నారు. శర్మ సీరియస్‌గా ఉండే ముఖభంగిమతో ఏ మాగజైనన్నా చూస్తూనో. లేదా తనను



శ్రీరాముడు నవల మొదటిపేజీ చదివి, చిద్విలాసంగా నవ్వి "అహా....ఇవేకాదూ రేవతి రెండు, ఇలాటి నవలలేగదా రేవతి పాఠకుడు కోరుకునేది" అనుకుని ఈజీగా ఎత్తేశాడు. నవల పేజీలు ఫెళఫెళమన్నాయి. సీతకనులు కళకళలాడాయి. సర్వవైభవాలతో సీతను వివాహమాడి అయోధ్యకు వచ్చేసాడు రాముడు. దశరథుడు అమిత సంతోషించి "నేనెలాగూ ముసలివాణ్ణయిపోతున్నా కనుక రేపట్నుంచీ ప్రెస్సు మేనేజరువీ, మనపత్రిక ఎడిటరువీ నువ్వేరామా" అన్నాడు. సీత కనులు ఆశతో వెలిగాయి. ఈవార్త తెలిసి అయోధ్యలోనూ....ఇంకా అన్ని సెంటర్లలోనూ పాఠకులు అంతా ఆనందించారుకూడా. కొందరు ఉత్తరాలూ రాశారు. మీ (మా) రాముడికి అభినందనలని!!

---

పరిశీలిస్తువారిని పరిశీలిస్తూనో కూర్చుంటాడు. కొంతమంది శర్మ ఆటోగ్రాఫులు కూడా తీసుకున్నారు.

కణితి విజ్ఞాన పరిశోధకుల ఏర్పాటుచేసిన విందు భోజనానికి శర్మ వెళ్ళాడు. డిస్నీలాండ్ చూశాడు; ప్రపంచ వింతలు ఎన్సైక్లోపిడియావారి ఆహ్వానాన్ని అందుకొని వారి ప్రచురణాలయాన్ని దర్శించాడు.

ప్రతి సాయంత్రమూ మెరిలిన్ తోడుగా ఒక గంటసేపన్నా వీధుల్లో తిరగటం అంటే శర్మకి ఎంతో ఇష్టం. కాని మెరిలిన్ ఇందుకు అంగీకరించలేదు. ప్రతి రోజూ ప్రతి వారూ చూసేందుకు వీలుగా 'అబూ'ను ప్రదర్శిస్తే, దాని విలువ తగ్గిపోతుందని ఆమె అభిప్రాయం.

"ఫిలిమ్ స్టార్స్ విషయంలో వలెనే!" అన్నది మెరిలిన్. "వారు మామూలుగా వీధుల్లో తిరుగుతే వారి విలువ పడిపోతుంది. బైటికి వెళ్తే, మీతోపాటే యీ 'అబూ' కూడా వొస్తుంది. చివరకు 'అబూ' సర్వసాధారణమైనదిగా మారిపోతుంది."

ఆనాడు శర్మ తన డైరీలో ఇలా రాసుకున్నాడు:

"కాలమా! నీ పేరే అద్భుతం! నేనిప్పుడు సుప్రసిద్ధమైన ఫిలిమ్ స్టార్స్ కోవకు ఎగబాకాను—యీ అభిప్రాయాన్ని, ఎంతో తెలివిగల మెరిలిన్ తెలియబరిచింది."

డోర్ బెల్ మోగింది. శర్మ తలుపు తెరిచాడు. పొడుగ్గా హుందాగా ఉన్న వ్యక్తి "అద్భుతమైన 'అబూ మనిషి' మిస్టర్ శర్మను కలుసుకోవచ్చునా?" అని అడిగాడు.

శర్మ తన మాతృ భాషలో "గాడిద కొడుకా! నీ ఎదురుగా ఉన్నది ఎవరనుకొంటున్నావు?" అని వెంటనే ఇంగ్లీషుకు మారాడు: "తప్పకుండాను!" అని ఆ వ్యక్తికి ఒక కుర్చీ చూపి, నియమానికి అనవసరమైనా తన 'అబూ'ను స్పష్టంగా ప్రదర్శించేందుకు శర్మ తల కొంత వొంచాడు. ఆగంతకుడు మరోసారి గౌరవాన్ని సూచించేందుకు శర్మ ఎదుట తల వొంచాడు.

"నేను ఈగిల్ హాట్స్' కంపెనీ నుంచి వస్తున్నాను. నేను ఆ కంపెనీలో ప్రజా సంబంధ కార్యకలాపాలను చూస్తుంటాను. నా పేరు డబల్ డెక్. నేను మీకో మంచి గిరాకీని తీసుకొచ్చాను. ముందుగా మీరు గ్రహించవలసిందేమంటే—ఆ టి. వి. వాళ్ళూ, వార్తా పత్రికలవాళ్ళూ ఎక్కువకాలం మిమ్ము ఆదరించలేరు. మా 'ఈగిల్ హాట్స్' కంపెనీవారు చిరకాలం తమను ఆదరించబోతున్నారు."

"ఏ విధంగా?" అన్నాడు శర్మ.

"మా షోరూమ్ ముఖద్వారం దగ్గర మీరు కూర్చునుంటారు. విచిత్రంగా ఉన్న మీ తలకు సరిపడేట్లుగా మేమొక ప్రత్యేకమైన హాట్ తయారు చేస్తాము. లోపలికి వచ్చే కష్టమర్సుకు మీరు హాట్ తీసి తల వొంచుతూ ఉండాలి. మీ హృదయం మీద గుండెకాయ ఆకారంతో ఉండే తేలిగ్గా ఉండే ఒక బోర్డు వేళ్ళాడుతూ ఉంటుంది. దాని మీద 'హృదయమున్న హాట్-ఈగిల్ హాట్. మా ఈగిల్ హాట్ ప్రపంచ ప్రసిద్ధమైన 'అబూ'కు రక్షణ నిస్తున్నది.' మీరు ఎన్నిసార్లు హాట్ తీసి తల వొంచారో కంప్యూటర్ రికార్డు చేస్తుంది. మీ జీతానికి తోడు యీ అధిక శ్రమకు ధర కట్టి చెల్లిస్తాము" అన్నాడు డబల్ డెక్.

డబల్ డెక్ పెద్ద మొత్తాన్నే జీతంగా ఉదహరించాడు. దీనికి తోడు సరాసరిగా రోజుకు ఏ రెండువందలసార్లో టోపీతీసి తల వొంచటం జరుగుతే, వారానికి తను సంపాయించేది ఇండియాలో తను సంపాయించే నెల జీతానికి సరిపడుతుంది.

"మిస్టర్ శర్మా! మా యీ ఆఫర్‌ను మీరు అంగీకరిస్తారని నమ్ముతున్నాను" అన్నాడు డబల్ డెక్.

"నేను ఆలోచించుకునేందుకు కొంత వ్యవధి ఇవ్వలేరా?" అన్నాడు శర్మ: "నాకున్న మరికొన్ని ఆఫర్స్‌తో పోల్చి చూసుకొని నిర్ణయిద్దామనుకుంటున్నాను."

"అలాగా? ఆ ఆఫర్స్ ఏమిటో నేను తెలుసుకోవచ్చునా?" అన్నాడు డబల్ డెక్.

"అవన్నీ మీకు చెప్పటం న్యాయంకాదు" అన్నాడు శర్మ.

"సారీ—మిస్టర్ శర్మా! మీకు ఆఫర్ మా తృప్తికరంగా లేకపోతే సంప్రదింపులు జరిపేందుకు మీరు సందేహించకండి" అన్నాడు డబల్ డెక్.

"థాంక్యూ!"

"ఒక గంటలో మీ నిర్ణయం తెలియబరచగలరా? ఈ రాత్రి మా మేనేజింగ్ డైరెక్టర్ ప్రపంచంలో హాట్స్ ధరించేవారి సెమినార్‌కుగాను టోకియో వెళ్తున్నారు. ఈ సమయంలోనే మీ 'అబూ'కు తగినంత పబ్లిసిటీ ఇవ్వాలనుకుంటున్నాము. అంటే అక్కడ సెమినార్ జరుగుతూండగా మీరు కంపెనీలో చేరుతేనే ఇది సాధ్యమౌతుంది. గుడ్ నైట్!" అని డబల్ డెక్ సెలవు తీసుకున్నాడు.

శర్మ మెరిలిన్‌కు ఫోన్‌చేసి విషయమంతా విశదీకరించాడు. ఇది ధన సంపాదనకు నిజాయితీ మార్గమని ఒప్పుకుంది. ఐతే గుండెకాయ ఆకారంలో ఉన్నప్పటికీ, ఆ బోర్డు మెళ్లో వేసుకోవటం వాళ్లను మానుకోమని చెప్పమంది. "హృదయం చేయవలసిన పనులు వేరే ఉన్నవని వాళ్లకు చెప్పండి" అన్నది మెరిలిన్.



నిషి అనుకున్నవి అనుకున్నట్టుగా జరక్కపోవడమనేది శ్రీరాముడి కాలంనుంచి ఉన్న తకులిక్కడ మర్చిపోరాదు. దశరధుడి ముద్దుభార్యల్లో ఒకరయిన కైక దగ్గరుండే మంధర కైక దగ్గరకెళ్ళి "ఏవిఁటి రాస్తున్నారూ" అంది. కైక తలఎత్తి "మన నెక్స్ట్ ఇష్యూ నవల" అంది అమాయకంగా. "హుఁ ఇంకెక్కడి 'మన' పత్రిక. రేపట్నించీ రాముడు కూ అన్ని నవలలూ సీతవి. నువ్వింత అమాయకురాలివనుకోలే పిచ్చితల్లీ....పో....వెళ్ళి రమణ్ని రెండు కోరికలూ అడుగు....అదే న్యూసుప్రింటుకి డబ్బులేనప్పుడు నీ నగలమ్మి మొగుడికి డబ్బు సాయం చేసినపుడు రెండు కోరికలిచ్చాడుగా" అని కైక కోరాల్సిన కోరికల్ని చెవిలో వేసింది. కైక నవల ఆపి దశరధుడివద్దకు దౌడుతీసింది....

---

శర్మ డబల్‌డెక్‌కు ఫోన్ చేశాడు. "మీరు దయతో ఇచ్చిన ఆఫర్‌ను అంగీకరించటం సబబుగా తోచదు. నిజానికి ఇంతకన్న మంచి...."

మధ్యలోనే అందుకొని డబల్‌డెక్ అన్నాడు: "ఆ విషయంగా మీరు కలవరపడక్కర్లేదు. మీకున్న మంచి ఆఫర్లకన్న మంచి ఆఫర్ ఇవ్వగలం. మీకు చెప్పినదానికన్న ఎక్కువ చెల్లించగలం...." అన్నాడు డబల్‌డెక్.

"నా గుండెలమీద బోర్డు వేళ్లాడడాన్ని నేను అంగీకరించలేను. హృదయం చేయవలసిన పనులు వేరే ఉన్నవి" అన్నాడు శర్మ.

"ఉదాహరణకు___?"

"ఏదో బోర్డు వేళ్లాడేసుకనేందుకు ఉద్దేశించబడలేదు."

"మిష్టర్ శర్మా! ఒక ఆదర్శాన్ని సాధించేందుకు అనేక మంది గుండెల్లోకి బాకుల్ని దింపుకునేందుకూ, తుపాకీగుళ్లు చొచ్చుకొని పోయేందుక్కూడా ఒప్పుకున్నారు. కేవలం ఒక ప్రకటనను మీరు అంగీకరించలేరా? కొంచెం జాగ్రత్తగా ఆలోచించండి మిష్టర్ శర్మా! మా మేనేజింగ్ డైరెక్టర్ ప్రయాణం కాబోతున్నాడు. టోకియోలో సెమినార్ పూర్తయాక ఆయన ప్రపంచ పర్యటనచేస్తూ అనేక ఉపన్యాసా లిస్తారు. ఢిల్లీలో 'అహింస-హాట్' అనే విషయం మీద ఆయన ఉపన్యసిస్తారు. ఆయన బయలుదేరి వెళ్ళక పూర్వమే యీ విషయాన్ని తేల్చవలసి ఉన్నది" అన్నాడు డబల్‌డెక్.

"ఇలాటి పరిస్థితుల్లో ఈ ఆఫర్‌ను అంగీకరించటం తప్ప వేరే దారిలేదు" అన్నాడు శర్మ.

"థాంక్యూ మిష్టర్ శర్మ. మొదట్లో యీ ఉద్యోగం రెండు సంవత్సరాలపాటు ఉంటుంది. అయితే మనది జీవితాంతం ఉండగల సంబంధమని నా నమ్మకం. మెడికల్ ఎసోసియేషన్‌వారి కాంట్రాక్టు పూర్తి కాగానే మీ రిక్కడికి రండి" అన్నాడు డబల్‌డెక్.

ఆ తరువాత శర్మ మెరిలిన్‌కు ఫోన్ చేశాడు.

"హాట్స్ వాళ్లకు ఏంచెప్పారు?" అని అడిగింది మెరిలిన్.

"ఆ ఉద్యోగానికి నేను అంగీకరించాను. చూడండి___ మిస్ మెరిలిన్! ఒక బోర్డును మెడలో వేసుకోవటంవల్ల ప్రమాదమేమీలేదు. అనేకమంది బాకుల్నీ తుపాకీగుళ్లను తదితర సామాగ్రినీ గుండెల్లో దూసుకుపొయ్యేందుకు అంగీకరించారు. నేను చెయ్యవలసిందల్లా గుండెకాయ ఆకారంలో ఉన్న సైన్ బోర్డును పెద్ద లాకెట్‌వలె గుండెలమీద వేళ్లాడేసుకోవటమే కదా!" అన్నాడు శర్మ.

"మిష్టర్ శర్మా! గుండెకాయలోకి బాకులూ, తుపాకీగుళ్ళూ దూసుకుపోవటానికీ, సైన్‌బోర్డు వేళ్లాడేసుకునేందుకూ భేదంలేదా? హృదయం చేయవలసిన పనులు ఇంకేమీలేవా?" అని అడిగింది మెరిలిన్.

"మీరు చెపుతున్నారు కనుక అలాటివి ఉంటే ఉంటవి. నేను చెప్పటం మరిచిపొయ్యాను. వాళ్ళు ఇంకా ఎక్కువ చెల్లిస్తామన్నారు" అన్నాడు శర్మ.

"మిష్టర్ శర్మా! నన్నింకా విడమరిచి చెప్పమంటారా?"

"తప్పకుండా చెప్పండి. మీరు చెప్పింది వినాలని తహ తహలాడుతున్నాను."

"మీకు హృదయంలేదు!"

"కాని...."

శర్మ మాట్లాడేందుకు వీల్లేకుండా మెరిలిన్ ఫోన్ పెట్టేసింది. ఆ తరువాత మెరిలిన్‌కు ఫోన్ చేసేందుకు శర్మ చెయ్యి ఐదారుసార్లు ఫోన్ మీదికి వెళ్లింది; కాని అతనికి ధైర్యం లేకపోయింది.

## 6

'ప్రపంచంలోని నెంబర్ వన్ హాటర్ సభ్యులకు స్వాగతం చెబుతున్నాడు' అన్న వాక్యాలకింద శర్మ ఫొటో అతని ఆబూను కప్పుతున్న పెద్ద హాట్‌లో వేళ్లాడవేయబడింది. ఆ కింద 'మానవసేవే ఆదర్శంగా ఉన్న___ఈగిల్‌హాట్స్-గొప్ప ఆబూకు ఇస్తున్న రక్షణ' అని రాయబడింది.

ఈ ప్రకటన ప్రపంచంలోని అనేక వార్తా పత్రికల్లో ప్రకటించబడింది. ఈగిల్‌హాట్స్ షోరోమ్ బయట లోనికి వెళ్లే సభ్యులకు శర్మస్వాగతం పలుకుతున్నాడు; ప్రత్యేకంగా కుట్టించబడిన రంగు రంగుల సూటు ధరించాడు శర్మ. మొదటి రోజుల్లో తాము కొన్న హాట్స్‌మీద శర్మ సంతకాన్ని కోరుతూ అనేకమంది కష్టమర్స్ క్యూలో నిలబడ్డారు. అతనితో కరచాలనం చేయటం పెద్ద అదృష్టమని వారు భావించారు. శర్మ ఆదాయం తాను కన్న కలలు కన్నా రెట్టింపయింది.

కొద్ది రోజులు గడిచాక మెరిలిన్ గుండెకాయ ఆకారంలో ఉన్న శర్మ మెడలో వేళ్లాడే బోర్డు విషయంలో సమాధాన పడింది. క్లినిక్‌నుంచి తాను ఇంటికి వెళ్ళేప్పుడు ఈగిల్‌హాట్స్ కంపెనీ దగ్గర ఆగి శర్మను కూడా ఎక్కించుకొని కారులో వెళ్తుండేది. తానే ఒక కారు కొంటానని శర్మ అన్నప్పుడల్లా మెరిలిన్ అతన్ని నిరుత్సాహపరుస్తూ "ఎందుకు డబ్బు దుబారా చేయటం? మీదేశంలో ఆకలితో అలమటించే జనాన్నిగూర్చి కాస్త ఆలోచించండి. మీరు మీదేశం



"భరతుణ్ణి ప్రెస్సు మేనేజరూ, పత్రిక ఎడిటరూ చెయ్యమనీ, ఒక నవలలుతప్ప మరోహరివి మన పత్రికలో వేసుకోరాదనీ" కైక గాటిగా దశరథుణ్ణి కోరింది. "హతవిధీ నా పత్రిక్కి పట్టబోయే గతేవిటి" అని వాపోయాడు దశరథుడు. కానీ ఒప్పుకోక తప్పలేదు. కైక వెంటనే రాముడికి కబురుచేసి తండ్రి ఆజ్ఞగా ఆ విషయాన్ని బయటపెట్టింది."కావాలంటే ప్రెస్సులోనే పన్జేసుకో వేరే ఏదయినా" అంది తెచ్చిపెట్టుకున్న జాలితో. రాముడు షాకు తిని, మంచినీళ్ళు తాగినంత పనయినా సంబాళించుకొని, ఎంత కోపంరాగా తండ్రి దగ్గిరకెళ్ళి....

---

తిరిగి వెళ్ళాక మీ యీ సంపాదన సద్వినియోగపరిచే ఆలోచనలు చేయండి" అనేది.

క్రమంగా శర్మ ధనవంతుడౌతూ హాయిగా ఉంటున్నాడు.

అప్పుడప్పుడు అమ్మ గుర్తుకువాస్తే శర్మకు విచారంగా ఉంటుంది. తాను మిస్ చిచితో తీయించుకున్న ఫొటో ప్రకటితమైన వార్తా పత్రిక కాపీ తప్ప, మిగతావన్నీ అమ్మకు పంపాడు. ఏమైనా ఎంతో నాగరికత పెంపొందిన ఈ దేశంలో తన ఆబూ పొందుతున్న గౌరవ ప్రతిష్ఠలు అమ్మకు అర్థమవటంలేదు. ఆమెను ఇక్కడికి తీసుకొస్తే? అందుకు ఆమె అంగీకరిస్తుందనే నమ్మకంలేదు తనకు.

మెరిలిన్ చూపే ఆప్యాయత తన ఇంటి దిగులును చాలా వరకు తగ్గించింది.

ఈగిల్ కంపెనీనుంచి ఇంటికి వెళ్ళేప్పుడు పార్క్‌లో జనం లేని చోట ఒక గంటసేపు మెరిలిన్‌తో మాట్లాడుతూ కూర్చోవటం శర్మ దైవందిన కార్యక్రమం. ఇండియాలో శర్మకు స్నేహితురాండ్రు లేరు సరికదా, స్నేహితులు కూడా దాదాపు లేరనే చెప్పవొచ్చు. మెరిలిన్‌తో తన స్నేహాన్ని గూర్చి ప్రపంచమంతా తెలుసుకు తీరాలనే సహజవాంఛ శర్మను వేధిస్తోంది. ఐతే మెరిలిన్‌కు యీ విధమైన ప్రచారం ఇష్టంలేదు. పార్క్‌లో కూడా ఎక్కువసేపు శర్మతో ఉండేందుకు ఆమె ఇష్టపడటంలేదు. ఎవరైనా చూసి 'హలో' అని శర్మను పలకరించటం, ఆ తరువాత క్రమంగా సంభాషణ సాగించటంలాంటి సంఘటనలు ఆమెకు ఏవగింపు.

"ఒక విషయం నాకసలు అర్థం కాకుండావుంది. రోజు రోజుకూ నీ సౌందర్యం పెంపొందుతోంది—ఎందుకని?" అని మెరిలిన్‌ను అడిగాడు శర్మ, కారులో వస్తూండగా.

"నాన్‌సెన్స్" అన్నది మెరిలిన్.

"కాని ఇది నిజం మెరిలిన్! మనం మొదట కలుసుకున్నప్పటికన్నా ఇప్పుడు నీ అందం ఎంతో పెరిగింది" అన్నాడు శర్మ నిశ్చితాభిప్రాయాన్ని వెల్లడించే కంఠస్వరంతో.

"మీకు ఎలా విశదీకరించగలను?" అన్నది మెరిలిన్ "నా అందం పెరగటం కాదు. మీ కళ్ళకు అలా అనిపిస్తోంది— అంతే!"

శర్మ ఇంటికి వొచ్చాక మెరిలిన్ అన్న మాటల్లోని నిగూఢ భావాన్నిగూర్చి తీవ్రంగా ఆలోచిస్తుండగా, ఓవర్‌కోట్ వేసుకుని తన ఇంటిముందు తచ్చాడుతున్న ఒక వ్యక్తి అతని దృష్టిని ఆకర్షించాడు. ఆ వ్యక్తి ధరించిన కోటు అతని ఫాలభాగం మీదికి వాలి అతని ముఖం కనిపించకుండా చేసింది. అతని ముక్కు మాత్రం బైటికి పొడుచుకొని వచ్చి, అంతకు మినహాగా అతడొక అదృశ్యవ్యక్తా అనిపించే విధంగావుంది.

మెరిలిన్ నిష్క్రమించాక తన కళ్ళు కనిపించేవిధంగా ఆ వ్యక్తి టోపీ పైకి జరిపి చిరునవ్వు నవ్వుతూ, పళ్ళమధ్యగా మాట్లాడే విధంగా "రహస్యం!" అన్నాడు.

శర్మ తలుపు బార్లాగా తెరిచి "దయచేసి లోనికి రండి" అన్నాడు.

ఆ వ్యక్తి ఓవర్‌కోటూ, టోపీ తీసి పారేసి, ఆరిపోయిన చుట్టను తిరిగి వెలిగించాడు.

"ఐతే 'ఆబూ' ఎలా పెంపొందుతోంది!" అన్నాడా వ్యక్తి. అతని కంఠస్వరం ఏదో వ్యాపారధోరణిని సూచిస్తూంది.

"అమెరికన్ ప్రజల ఆదరణ కారణంగా 'ఆబూ' పెంపొందుతోందని ఒప్పుకోక తప్పదు" అన్నాడు శర్మ—ఇటీవల తన తలలోకి వొస్తున్న కొత్త కొత్త అభిప్రాయాల్లో ఒకదాన్ని బైట పడేస్తూ.

"అమెరికన్ ప్రజల సేవాతత్పరత కారణంగా నేనింకా ఈ ఆబూను ధరించేవున్నాను. దీన్ని ధరించి, భరించి వుండటం సామాన్యవిషయం కాదని వేరుగా చెప్పనవసరం లేదనుకుంటాను" అన్నాడు శర్మ.

"సామాన్య విషయం కాదని నాకూ తెలుసు" అన్నాడా వ్యక్తి సానుభూతీ, విజ్ఞాయితీ మేళవించిన కంఠస్వరంతో.

"ప్రతిరోజూ కనీసం రెండు కేబుల్సన్నా నా మాతృదేశం నుంచి వొస్తుంటవి. అవి నా మాతృదేశానికి నేను చేయవలసిన సేవనుగూర్చి జ్ఞాపకం చేస్తూంటవి" అన్నాడు శర్మ.

"అలాగా!"

"సహజంగానే అనుకోండి. నా మాతృదేశ పరిస్థితులు దారుణంగా వున్నవి. పూర్వంకన్నా నా ఉనికి అక్కడ ఎంతో అవసరం!"

"ఐతే మిష్టర్ శర్మా! అవస్థలపాలైన ఏ దేశానికైనా మీ 'ఆబూ' ఏ విధంగా ఉపయోగపడి పరిస్థితుల్ని బాగుచేయగలుగుతోందో క్లుప్తంగా చెప్పగలరా?" అన్నాడావ్యక్తి ఆతృతతో కొంచెం ముందుకు వొంగుతూ.

శర్మకు చీకట్లు కమ్మినట్లయింది.

"మీరు అడిగింది మంచి ప్రశ్న....మిష్టర్...."



"నాన్నా, నా పెళ్ళావూ, అదిరిపోయిన నవలేగా మీ కందరికీ కాకుండాపోయిందీ....ఇక మేము ఇక్కడుండీ లాభం ఏంవుంది....నా వాటా నా కిప్పించండి... పోయి ఆ నవలని సినిమా తీసుకుంటాను" అన్నాడు. అంతా విన్న లక్ష్మణుడు "నా వాటా కూడా ఇచ్చేయండి నానా....నేను అన్నయ్య సినిమాలో వాటాపెట్టి కొన్ని జిల్లాలకి డిస్ట్రిబ్యూషను తీసుకుంటా" అన్నాడు. వెనువెంటనే వాటాలు పంచబడ్డాయి. అంతా సద్దుకొని రాముడూ, సీతా, లక్ష్మణుడూ బయలుదేరారు. సీత నవల కనుగుణంగా అడివిలో లొకేషనులు వెదుకుతూ బయలదేరారందరూ....

---

"స్పైడర్....డేవిడ్ స్పైడర్...."

"మీది తెలివైన ప్రశ్న మిష్టర్ స్పైడర్! అనుభవశాలి ఐన జర్నలిస్టు అడిగే ప్రశ్న....మీరు జర్నలిస్టులా?" అన్నాడు శర్మ.

"పూర్వం .... ఆ వృత్తిలోనే ఉన్నట్లయితే ఈ పాటికి బ్రహ్మాండమైన జర్నలిస్టుగా పేరు పొందేవాడినని నా చెల్లెళ్లు అంటూంటారు" అన్నాడు అతను చుట్టపొగ పీల్చాలనే విషయాన్ని జ్ఞాపకం చేసుకుంటూ.

అతను అడిగిన ప్రశ్నకు జవాబు పొందాలనే ఆతృత స్పైడర్‌గాడికి అంతగా లేదని శర్మ గ్రహించినా, అతనికి జవాబు చెప్పి నోరు మూయించాలని శర్మ నిశ్చయించుకున్నాడు.

"మీ చెల్లెళ్లు చెప్పింది సరైనదనే విషయంలో నాకు ఎలాటి సందేహమూ లేదు. దేశం క్షుద్రదశలో వుండగా నేను ఏ విధంగా సహాయపడగలనని మీరు అడిగారు. అనేక విధాల నేను ఉపయోగపడతానని మీకు తోచటంలేదా?'

"అనే అనుకుంటాను .."

"అనేక విధాల! నా యీ 'ఆబూ' చూసిన వారికి ఒక్క రోజులో రోమ్‌నగర నిర్మాణం జరగనట్లే, నా 'ఆబూ'కూడా ఒక్క రోజులో యీ ప్రస్తుత ఆకారానికి రాలేదనే సత్యం తెలియచెప్పదా? అదీగాక యీ 'ఆబూ'ను పెంపొందించటంలో ఎంత శ్రమా, ఓర్పూ నాకు ఉండివుండాలో అర్ధమవదా?" అన్నాడు శర్మ.

"నిజమే మిష్టర్ శర్మా!"

"తెగని రాజకీయ, సామాజిక సమస్యల మధ్య నా యీ 'ఆబూ' స్థిరత్వానికీ, శాంతి చిహ్నంగా వెలుగులు విరజిమ్మదా?" అన్నాడు శర్మ.

"వెలుగులు విరజిమ్మకుండా వుండే కారణం ఒక్కటీ నాకు కనిపించటంలేదు."

"అసత్యాలూ, అవినీతులే వాహనాలుగా అభివృద్ధి అవతరిస్తుందని నమ్మినవారికి నా యీ 'ఆబూ' ఒక సవాలు కాదా? శాస్త్రకారులు నా యీ 'ఆబూ'ని 'నిజమైన కళితి' అన్నారు. అంటే సత్యానికి స్వరూపం కదా! సత్యం మీదనేకదా నిజాయితీగా యీ ఆబూ పెరిగి పెంపొందింది!' అన్నాడు శర్మ.

"నిజమే....నిజమే!'

"అంటే నా యీ 'ఆబూ' ప్రదర్శన నా దేశీయులకు నీతీ, నిజాయితీలను ప్రబోధిస్తుంది."

స్పైడర్ ఆశ్చర్యంతోపాటు, భయానికూడా గురయ్యాడు అతను శర్మకు కాస్త దగ్గరగా జరిగి మృదుస్వరంతో అన్నాడు. "మిష్టర్ శర్మా! మీ సెంటిమెంట్స్‌ను అభినందిస్తున్నాను. మీ ఉద్దేశాలు అద్భుతంగా వున్నవి. కానీ నాదో చిన్న మనవి. మీరు మీ దేశానికి తిరిగివెళ్ళే కార్యక్రమాన్ని ఒక్క ఆరునెలల పాటు వాయిదా వెయ్యమని కోరుతున్నాను."

నిజానికి కొన్ని సంవత్సరాల వరకూ తన దేశానికి తిరిగివెళ్ళే ఆలోచనలే శర్మ బుర్రలోకి రాలేదు. జీతనష్టంమీద రెండు సంవత్సరాలు సెలవు కావాలని రూప్‌లాల్ మిల్స్‌కు అర్జీ పెట్టుకున్నాడు; ఆ తరువాతయినా ఆ ఉద్యోగంలో జేరుతాడో లేదో తనకే సందేహం. నిజానికి రెండేళ్ళ తరువాత ఒక స్వంత కంపెనీని ఆరంభించగలిగినంత పెట్టుబడి తాను సంపాయించగలుగుతాడు.

ఐతే శర్మ షాక్ తిన్నట్లుగా నటించాడు.

"ఆరునెలలే! నాకూ నా మాతృదేశానికీ మధ్య యింకా ఆరు నెలల వియోగమా! సారీ సార్! మీరు అరవై వేల డాలర్లు ఇస్తానన్నా నేను మీ కోరికను తీర్చలేను."

"మిష్టర్ శర్మా! మీరనే అరవై వేల డాలర్లకన్నా కొంచెం కొంచెం ఎక్కువే ఇవ్వగలం!"

శర్మ ముఖంలోని అయోమయాన్ని గమనించేప్పటికి స్పైడర్‌కు వెక్కిళ్ళు వొచ్చినవి. ఆ అనుభూతిని స్పైడర్ కూడా గలిగేలోపలే శర్మ తన అయోమయాన్ని అధిగమించాడు.

"మిష్టర్ స్పైడర్! మనం ఒకళ్ళనొకళ్ళం మరింతగా అర్థం చేసుకోవలసివుందని నేను భావిస్తున్నాను" అన్నాడు శర్మ.

"మిష్టర్ శర్మా! మిమ్మల్నిగూర్చి నాకు బాగా తెలుసు. నన్ను నేను పరిచయం చేసుకునే ముందు—నేను ప్రాతినిధ్యం వహించిన ఆర్గనైజేషన్ ప్రత్యేకతగలది. మీరొకవేళ ఆఫరును అంగీకరించని పక్షంలో, యీ విషయం ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడి చేయనని వాగ్దానం చేయండి" అన్నాడు స్పైడర్.

"వాగ్దానం చేస్తున్నాను."

"థాంక్స్. ఇంతకుముందు ఈగిల్ కంపెనీతో చర్చించాము. వాళ్ళు మాకు మిత్రులు. మిమ్మల్ని మాకు ఆరునెలలు కేటాయించేందుకు వారు ఒప్పుకున్నారు. త్వరలోనే మా దేశంలో ప్రెసిడెంట్ ఎన్నికలు జరగబోతున్నవని తమకు తెలుసనుకుంటాను. ఈ ఎన్నికలలో నిలబడే వ్యక్తులు—మిష్టర్ డూమ్ డానియల్, మిష్టర్ బాల్డ్ బ్రెయిన్



రాముడు పత్రిక ఎడిటరు కాకపోయినా, అడవులకెళ్ళి సినిమా తీస్తున్నాడంటే 'అడవి రాము'డంత గొప్పసినిమా తీస్తాడని ఆశిస్తూ ప్రజలంతా వీడ్కోలిచ్చారు. రాముడు రధమెక్కి కదలబోతూండగా భరతుడొచ్చి కాళ్ళమీద పడి "అన్నా వెళితే ఎలాగూ వెళ్ళావు, నీ 'పెన్ను' ఇచ్చి వెళ్ళు. దానికి 'పట్టాభిషేకం' చేసుకుని నీ 'కలం పేరు'తో ఎడిటోరియల్సూ అవీ రాసుకుంటాను" అన్నాడు దీనంగా. రాముడు 'పెన్ను యిచ్చి' అడవికి బయలుదేరాడు. అడవిలో చక్కటి లొకేషనుచూసి సెలక్టు చేసుకున్నారు.

మిష్టర్ బాల్డ్‌బ్రెస్ట్‌కు నేను సహాయకార్యదర్శిని. మిష్టర్ బాల్డ్‌బ్రెస్ట్ ఎన్నికల ప్రచారంలో తాము పాల్గొనాలని మిమ్మ కోరుతున్నాను."

శర్మ చెక్కిళ్ళల్లో గులాబులు పూసినవి. నవ్వుతూ అన్నాడు: "నేను మిష్టర్ బాల్డ్‌బ్రెస్ట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే ఆయనకు విజయం తప్పదనే విషయం నాకు తెలుసు. ఇక నా ఉపన్యాస పటిమ విషయం మీరు సందేహించనవసరంలేదు. నేను పదో తరగతి చదువుతూండగా 'పురుషుడ — స్త్రీ' అనే విషయం మీద జరిపిన చర్చలలో నాకు ప్రథమ బహుమతి లభించింది. నిజానికి నాకన్నా పై చదువుల్లోవున్న వారు కూడా నా ముందు నిలవలేక ఓడిపోయ్యారు. ఆ సమయంలో నా 'అబూ' చిన్నపిలక. ఇక ఇప్పుడు బ్రహ్మాండమైన అబూతోనూ, నా వాగ్ధాటితోనూ అమెరికన్‌లు మిష్టర్ బాల్డ్‌బ్రెస్ట్‌నే ప్రెసిడెంట్‌గా ఎన్నుకునేందుకు నేను గొప్పగా సహాయపడగలను.... హాః....హాః"

"థాంక్యూ మిష్టర్ శర్మా! ఐతే మీకు ఉపన్యాసాలు యిచ్చే శ్రమవుండదు. అమెరికన్ పరిస్థితులకు అనుగుణంగా ఉపన్యాసాలు ఇవ్వగల సర్వసమర్థులైన ఉపన్యాసకులు మా దగ్గర వేల సంఖ్యలో వున్నారు. అదీగాక మీరు మాట్లాడే ఇంగ్లీషు బ్రిటిష్‌వారికి సంబంధించి 'కింగ్స్ ఇంగ్లీషు' అనబడుతోంది. అమెరికన్ ఇంగ్లీషూ, యాసా మొదలైనవి లేవు. మీరు మాట్లాడే అమెరికన్‌లు అంతబాగా అర్థం చేసుకోలేరు. మీరు బాల్డ్ బెస్ట్ అంటే, వారికి డూమ్‌డేనియల్‌గా వినిపించవచ్చు. మీరు ఇంతకుముందు హాయిగా నవ్వారే — అలాగే నవ్వుతూ వుండాలి. ఆ నవ్వు ప్రపంచమంతా అర్థంచేసుకోగల భాష కదా!"

"నే నింకా ఏమిచేయాలి?" అన్నాడు శర్మ.

"దాదాపు ఇంకేమీ చేయక్కర్లేదు. మా ఊహలకు అనుగుణంగా మీరు దుస్తులు ధరిస్తారు. కృత్రిమ మీసాలు పెడతారు. యీ విధంగా మా ప్రత్యర్థి ఐన డోమ్ డేనియల్ వలె కనిపించేట్లుగా చేస్తాము."

"ఇందువల్ల ఏమి ఉపయోగమో అర్థం కావడంలేదు."

"మిష్టర్ డూమ్ డేనియల్ తల, మిష్టర్ బాల్డ్‌బ్రెస్ట్ తలకన్న కొంచెం పెద్దది కావటం మా దురదృష్టం. ఓటర్ల అభిప్రాయాలనూ, వారి మనస్తత్వాలనూ అంచనవేకట్టే పనికి మాకు హేమా హేమీలున్నారు. వాళ్ళ అంచనా ప్రకారం పరిమాణంలో పెద్దదైన డూమ్‌డేనియల్ తల ఓటర్లందరి పలుకుబడి ప్రయోగించవచ్చని అంటున్నారు. అందుకని మేము మీ తలమీద కాచి వడబోసిన సత్యం 'పరిమాణం గొప్పకు దర్పణం కాదు' అని పెయింట్ చేస్తాము. మీరు చేయవలసినదల్లా మా అభ్యర్థి పక్కనే వుండటం-ఆయన ప్రయాణం చేస్తున్నప్పుడు కార్లోనూ, వేదికమీద వున్నప్పుడు నవ్వుతూనూ కూర్చోవటం! నవ్వుతూ కూర్చుంటేచాలు — అంతే!"

"సారీ మిష్టర్ స్పైడర్!" అన్నాడు శర్మ "అలా చేయటం నా వ్యక్తిత్వానికీ దర్జాకూ భంగకరం."

"మీరు మాట్లాడేది ఆశ్చర్యంగా వుంది మిష్టర్ శర్మా! సర్కస్‌లో హాస్యగాడికి హుందాతనమూ, వ్యక్తిత్వమూ లేవంటారా? ఆ మాటకొస్తే హాస్యగాడికి వున్నంత జనాదరణ మరెవ్వరికీ వుండదు. నా మామగారు సర్కస్‌లో బఫూన్‌గా వుండేవాడు. అదీగాక మీ 'అబూ'యే మీ వ్యక్తిత్వమని మీరు నమ్మలేదనుకుంటాను. అది ఏ విధంగానూ మీ అంతరాత్మకు సంబంధించి ఉండనేరదు కదా! ఇక మీ సామాజిక వ్యక్తిత్వమంటారా? ఒక్కటి ఆలోచించండి. మీకు ఆ 'అబూ' లేకుంటే మిస్ మెరిలిన్‌లాటి సౌందర్యవతిని మీరు ఆకర్షించి ఉండగలరా!"

తాచుపాము మీద కాలువేసిన వాడివలె శర్మకు ఒణుకు పుట్టింది. మాటల్ని వెతుక్కుంటూ అన్నాడు. "మిష్టర్ స్పైడర్ మీకు మిస్ మెరిలిన్ ఎలా తెలుసు? ఆమెకు నేనంటే ఎంతో అనురాగమని మీకు ఎవరు చెప్పారు?"

"మిష్టర్ శర్మా! ఏ వ్యక్తితోనన్నా క్రొత్త సంబంధాలు ఏర్పరచుకునే ముందు 'బ్యూరో అఫ్ పర్సనల్ రికార్డ్స్' అనే సంస్థకు ఆ వ్యక్తిని గూర్చి పరిపూర్ణంగా పరిశోధించేపని అప్పగిస్తాము. వాళ్ళు సాధారణ విషయాలేగాక ఆ వ్యక్తి వ్యక్తిగత విషయాలు కూడా తెలుసుకొంటారు."

కొన్ని క్షణాలపాటు శర్మ దిమ్మెరపొయ్యాడు. ఆ తరువాత "మిష్టర్ స్పైడర్! మీనుంచి రహస్యంగా ఉంచవలసిందేమీ లేదు. నాకు మిస్ మెరిలిన్ అంటేనే భయం. ఈగల్ కంపెనీలో గుండెల మీద సైన్‌బోర్డు వేసుకునేందుకు నేను అంగీకరించినప్పుడు నాకు హృదయమే లేదు పొమ్మన్నది ఆమె."

"మిష్టర్ శర్మా! మిస్ మెరిలిన్ మీకు హృదయం లేదని అనగలదేమో కాని మీకు 'అబూ' లేదనే సాహసం ఆమెకు వుంటుందంటారా?"

"ఉహుఁ, ఉండదు."

"కనుక....హా....హా!"

"హా! హా! హా!"

ఆ తరువాత సంభాషణ నల్లేరు మీద బండిలా నడవసాగింది. మెరిలిన్ శర్మను నిరుత్సాహపరిచే అవకాశమే వుండేందుకు



హనుమంతుడని ఓ అసిస్టెంటు డైరెక్టరు మద్రాసునుంచి ఎటో వెళుతూ అడివిలో రాముడ్ని పరిచయం అయాడు. అప్పట్నించి రాముడికి చేదోడు వాదోడుగా ఉంటూ ప్రొడక్షనులో అన్ని సహాయాలూ చేయసాగాడు. 'ప్రెస్ రిలేషన్సు' కూడా చూసుకోసాగాడు. సినిమా కొంచెం పూర్తయిందో లేదో బ్రహ్మాండమైన పబ్లిసిటీ వచ్చేసింది. ప్రపంచం నలుమూలలా రాబోయే ఆ సినిమాకి, కథరాసిన 'సీత' గురించి చెప్పుకోసాగారు. ఈ సినిమా "ష్యూర్ సక్సెస్ అనీ, విడుదలయినపుడు టియర్‌గ్యాస్ తప్పదనీ" కొంతమంది సినీవిలేఖరుల కలం గ్రహించేసిందాను....

---

వీల్లేకుండా స్పైడర్ చాలా పెద్దమొత్తాన్ని ఎరజూపి, శర్మను ఒప్పించాడు.

స్పైడర్ సెలవు తీసుకునేందుకు లేచినిలబడ్డాడు

"మిష్టర్ స్పైడర్ మీ బ్యూరో అంచనాలు ఆధారపడ తగినవేనా?" అని అడిగాడు శర్మ.

"తప్పకుండా. మెరిలిన్ మిమ్మ్ముఎంత గాఢంగా ప్రేమిస్తున్నదో మీకింకా అర్థంకాలేదు. మీరిద్దరూ పార్కులో కూర్చుని మాట్లాడుకున్నదంతా రహస్యంగా టేపు మీదికి లాగి కంప్యూటర్‌కు అప్పగించాము. ఫలితం ఇది: మీ తలమీద ఆబూ ఉన్నంత కాలమూ మెరిలిన్ మిమ్ము గాఢంగా ప్రేమిస్తూనే వుంటుంది" అని స్పైడర్ శర్మభుజం తట్టాడు.

"ఇదే నిజమైతే నా అంతగా మినహాగా నాకు వేరే వ్యక్తిత్వం లేదంటారా?"

"అలాటి పిచ్చి ఆలోచనలు రానీకండి. మీ ఆబూ కలకాలం వర్థిల్లుగాక! గుడ్‌బై మిష్టర్ శర్మా!"

"మిష్టర్ స్పైడర్! నేను మీకు కృతజ్ఞుణ్ణి" అన్నాడు శర్మ.

## 7

మర్నాటి ఉదయం వార్త పత్రికల్లో "ప్రపంచ ప్రసిద్ధమైన 'ఆబూ' బాల్డ్‌బ్రెస్ట్ అభ్యర్థిత్వాన్ని ఆమోదిస్తూ బలపరుస్తోంది" అన్న వార్త బాక్స్ కట్టి ప్రకటించబడింది.

ఆ సాయంత్రం మరో ఐదు నిమిషాలకు ఈగిల్ కంపెనీ మూసేస్తారనగా మెరిలిన్ శర్మకు ఫోన్‌చేసి "మిష్టర్ శర్మా! ఇక ముందు మిమ్ము కలవటంకానీ, మీకు లిఫ్ట్ ఇవ్వటంకానీ నాకు సాధ్యంకాదని తెలియబరిచేందుకు విచారిస్తున్నాను. ఏ టాక్సీయో చూసుకోండి. అమెరికాఖండమంతా కార్లల్లో తిరిగే అవకాశం తమకు ఎలాగూ ఉండనే ఉన్నది" అన్నది.

ఇలాటిదే ఏదో మెరిలిన్ అంటుందని శర్మ ఊహించాడు. కాని ఇంత తీవ్రంగా ఉంటుందని అనుకోలేదు.

"ఎందుకని మెరిలిన్?" అన్నాడు శర్మ.

"మీకేమీ తెలియనట్లు! మీ రిప్పుడు బాల్డ్‌బ్రెస్ట్‌కు ఓట్ల కాన్వాసింగ్ ఏజెంట్లు. రాజకీయ హాలంటేనే నాకు వెగటు. డాక్టర్ హార్డ్‌స్టోన్ కూడా తన క్లినిక్‌కు ఎన్నికలకూ ఎలాటి సంబంధమూ ఉండటాన్ని అంగీకరించలేదు. గుడ్‌బై!"

"మెరిలిన్.... మెరిలిన్!

మెరిలిన్ విసురుగా టెలిఫోన్ పెట్టేసిన శబ్దం, తనకు చెంప దెబ్బ తగిలిన విధంగా తోచింది శర్మకు.

మెడలోని సైన్‌బోర్డు తీసేసి, బరువెక్కిన హృదయంతో శర్మ ఈగిల్ కంపెనీ బైటికి వచ్చాడు.

మధ్య వయస్కుడైన ఒక ఇండియన్ హడావిడిగా కారు ఆపి రెండు కట్టుడు బంగారపు పళ్ళు బైటపడే విధంగా "మిష్టర్ శర్మా!" అంటూ ఆప్యాయంగా చెయ్యి అందించాడు.

"ఔను....శర్మనే" అన్నాడు శర్మ ప్రాణహీనమైన తన చేతిని జూపుతూ.

"చూశారా—నేను ఎంత సరిగ్గా మిమ్ము కనుక్కోగలిగానో!" అన్నాడతను తనను తాను అభినందించుకునే ధోరణిలో.

శర్మ శరీరాంగాలన్నీ నెప్పి పెడుతున్నవి.

"అదిసరే—మీరు నన్ను సరిగ్గా ఎలా పోల్చుకోగలిగారు? ఆ రహస్యమేమిటో తెలుసుకోవాలని నేను తహతహలాడుతున్నాను" అన్నాడు శర్మ.

ఆ వ్యక్తి నవ్వు జీవరహితంగా మారింది. శర్మ తలవైపు రెండు మూడు సార్లు పరికించి చూసి "మీరే శర్మ ఐ ఉంటారని నేను నమ్మాను" అన్నాడు.

"మీ షష్ఠేంద్రియం చేసిన పని అది!" అని శర్మ ముఖం తిప్పుకున్నాడు.

ఆ వ్యక్తి శర్మతోపాటే మెల్లిగా నడుస్తూ "నేను మీ దేశీయుణ్ణి" అన్నాడు.

"ఆ విషయాన్ని గూర్చి నా షష్ఠేంద్రియం నాకు హెచ్చరిక చేసింది."

"మీకు కారు ఉన్నదా?"

"లేదు. కావాలనుకుంటే ఏ క్షణాన్నయినా కొత్త కారు కొనుక్కోగలను. మీరు మా దేశీయులైనా కారు అమ్మే విషయంగా కానీ, కాన్వాసర్‌గా కానీ నాకు మీ సహాయం అవసరంలేదు" అని దారినపోతున్న టాక్సీ ఆపి, అందులోకి దూకి, తన దేశీయుణ్ణి అక్కడే వొదిలి శర్మ తుర్రుమన్నాడు.


నిజానికి యీ సమయంలో తను మెరిలిన్‌తో మాట్లాడుతూ సరదాగా గడపవలసింది. టాక్సీ పార్కు పక్కగా వెళ్తోండగా తాను నిర్జీవంగా సీటుమీద జారగిలిపడి ప్రయాణించాడు.

ఇంటిముందు దిగుతూండగా తన దేశీయుడనని చెప్పుకున్నా పెద్దమనిషి ప్రత్యక్షమయ్యాడు. శర్మకు భోరున ఏడవాలనిపించింది.

"మిష్టర్ శర్మా! మీరు నన్ను అపార్థంచేసుకున్నారు. మిమ్మల్ని నా కారులో మీ ఇంటికి తీసుకొనివచ్చే ఉద్దేశ్యంతో తమతో మాట్లాడాను."

"మీ దయకు కృతజ్ఞుణ్ణి!"

సీతకూ, సినిమాకూ వచ్చిన ఈ బ్రహ్మాండమైన పబ్లిసిటీ విని రావణుడికి ఇరవై కళ్ళూ కుట్టాయి. "ఇంతగొప్ప రచయిత అని నేనెప్పుడూ ఊహించలేక పోయానే" అనివాపోయాడు. ఎలాగయినా సీతను ఎత్తుకువచ్చి సినిమానవల రాయించుకోవాలని ప్లానువేశాడు. రాముడుండగా సీతనెలాగూ ఎత్తుకురావడం సాధ్యపడదు గనుక, ఓ అయిడియా తట్టి, మారీచుణ్ణి అడివిప్రాంతాలకు ముందుగా పంపాడు. మారీచుడు మారువేషంలో వెళ్లి, ఆ అడివిలో, రాముడు లొకేషనుకు కాస్తంత దూరంలో....



"నా పేరు డబల్‌యు డబల్‌యు సానిటరీవాలా అని తమకు చెప్పుకునే అవకాశం రాలేదు.'

"సరే!" అన్నాడు శర్మ.

"ఇండియా రాయబార కార్యాలయంలో నేనొక ఆఫీసర్ను. రాయబారి ఆజ్ఞానుసారంగా నేను మిమ్మల్ని కలుసుకుంటున్నాను."

ఇప్పటికి తన ఉనికీ, గొప్పతనాన్ని ఇండియా రాయబార కార్యాలయం గుర్తించిందన్న మాట! ఇక్కడ ఉన్న ఏ ఇండియన్ అసోసియేషన్‌వారు తనకు మర్యాదలు జరిపేందుకు ముందుకు రాలేదు. కొంతమంది మంత్రులు ఇండియానుంచి వొచ్చి అమెరికా పర్యటించారు; కాని ఒక్కరూ తనను కలుసుకోలేదు.

"సరే.... దయచేసి లోనికిరండి. ముందుగానే చెపుతున్నాను, మరో ఆరునెలలదాకా నా సేవలు ఎవరికీ లభించవు" అని శర్మ ఆ ఆఫీసర్‌కు ఎదురుగా కూలబడుతూ "ఈ ఖండ భవిష్యత్తు—ఆ మాటకొస్తే ప్రపంచ భవిష్యత్తే ఇక్కడ నిర్ణయించబడుతోంది." అన్నాడు.

సానిటరీవాలాకు అంతా అయోమయంగావుంది.

"మిష్టర్ శర్మా! అమెరికాలోని తమ ప్రవర్తన ఇండియా ప్రభుత్వానికి చాలా ఇబ్బందిగా ఉండే పరిస్థితుల్ని కల్పిస్తున్నదని చెప్పటం నా వొంతయినందుకు విచారిస్తున్నాను. ముఖ్యంగా గత ఇరవై నాలుగ్గంటల్లోనూ సంభవించింది మరీ గొడవగా ఉన్నది. మీరు భారతీయులై ఉండీ, అమెరికన్ ఎలక్షన్స్‌లో పాల్గొనటం ఏం సబబుగా ఉన్నది? ఈవిధంగా మీరు ఈ దేశ వ్యవహారాల్లో తల దూర్చటం ద్వారా ఇండియాకు, అమెరికాకూ ఉన్న సంబంధాలను పాడుచేసే ప్రయత్నంగా పరిణమిస్తుంది."

"అలాగా! నా విలువను ముందుగా కనుగొన్నది యీ అమెరికా! ఇండియా నన్నెందుకు గుర్తించలేదనే ప్రశ్నకూడా నేను అడగటంలేదు. నా యీ గొప్పతనానికి ఇండియా ప్రభుత్వం కన్నెర్ర చేయటం ఏం సబబు? మన నాయకుల పవిత్ర భావాలను వెల్లడి చేసి-వారి మాటలు అలా ఉంచండి విదేశంలో ఒక ఇండియన్ ప్రతిభ వెలుగులోకి వస్తోందంటే ఎంతో సంతోషించవలసిన ప్రభుత్వం, ఈర్ష్యతో నేను వాళ్ళ సత్ సంబంధాల జోలికి పోతన్నానని ఆరోపించటం అన్యాయం. మీ రేదో నన్ను గౌరవించేందుకు వచ్చారనుకున్నాను; కాని నన్ను యీ దేశం నుంచి తరిమివేసే ఉద్దేశ్యంతో వచ్చారనుకోలేదు" అన్నాడు శర్మ.

"సారీ—మిష్టర్ శర్మా"

"మీ రాయబారినీ, మీ ప్రభుత్వాన్నీ మీ అందర్నీ విచారించేట్లు చేయగలను మిష్టర్ సానిటరీవాలా! నేను ఇండియన్ పౌరసత్వాన్నే వొదులుకుంటాను!"

ఈలాటి సందర్భాన్ని ఎదుర్కొనేందుకు ఆ ఆఫీసర్ సిద్ధపడి రాలేదు. ఆయన లేచి నిలబడి "మీ యీ అభిప్రాయాలను రాయబారికి తెలియబరుస్తాను. బహుశా ఆయన వెంటనే న్యూఢిల్లీతో సంప్రదింపులు జరప వొచ్చు" అని ముందుకు సాగాడు.

శర్మ సానిటరీవాలాను వాకిలి దాటించాడు. అనేక కొత్త ఆలోచనలు శర్మ బుర్రలోకి వచ్చినవి. బార్డ్‌బ్రెస్ట్ తన క్షేమాన్ని గూర్చిన ఏర్పాట్లన్నీ చేస్తాడు; ఆయన లాయర్లు అంతా చక్కబెడతారు. పౌరసత్వం వొదులుకునేందుకు తను సిద్ధపడ్డా—తల్లి ఒక్కతే తన సమస్య. ఎలాగైనా ఆమెను కూడా అమెరికాకు తరలించే ఉపాయం చూడాలి.

"ఓ భారతదేశమా! సుజలాం-సుఫలాం-మలయజ శీతలాం... అని పేరెన్నికగన్న దేశమా! నా యీ ఆబూ భారత భూఖండం మీద పెరిగి పెద్దదైనప్పటికీ, భారతీయులు దీన్ని గుర్తించనే లేదు. ఏం చేస్తాం? మాతృదేశమా! నన్ను మన్నించు' అనుకున్నాడు శర్మ.

## 8

సానిటరీవాలా నిష్క్రమించటాన్ని చూస్తూ తన ఆలోచనల్లో మునిగి ఉన్నాడు శర్మ. తన మాతృదేశపు దౌర్భాగ్య స్థితికి మనసులో కలుక్కుమంటోంది. ఒక నల్లని పెద్దకారు అంతకు మునుపు శర్మ ఇంటికి కాస్త అవతలగా పార్క్‌చేసి ఉన్నది.

ముగ్గురు బలిష్ఠులైన యువకులు చిరునవ్వులు చిందిస్తూ కారులోంచి దిగి శర్మకు దగ్గరగా వస్తున్నారు. ఈగిల్ కంపెనీకి బైట ఎవరిముందూ తల వొంచే ఆచారాన్ని శర్మ మానుకున్నాడు. మెల్లిగా తల ఆడించాడు.

ఒక యువకుడు తన ఓవర్ కోట్ జేబులోంచి నోట్‌బుక్ తీశాడు. 'ఆటోగ్రాఫ్ మేళాం!' అనుకున్నాడు శర్మ, జేబులోంచి పెన్ తీస్తూ. ఆటోగ్రాఫ్‌లు ఇవ్వటం శర్మకు సర్వసాధారణ విషయమై పోయింది. ఇటీవల తన డైరీలో 'అమెరికా ఖండమంతా నా ఆటోగ్రాపులతో నిండిపోయింది' అని రాసుకున్నాడు శర్మ.

ఆ నల్లని కారు అంగుళం అంగుళంగా పాక్కుంటూ శర్మ ఇంటి ముంగిటకు వొచ్చి ఆగింది. శర్మ కొంచెం కలవరపడి డ్రైవర్ వైపు చూశాడు. చీకట్లు కమ్ముకుంటున్న సమయం కనుక డ్రైవర్ ముఖం శర్మకు స్పష్టంగా కనిపించలేదు.

నోట్‌బుక్ అందుకునేందుకు శర్మ తన చేతిని ముందుకు చాపాడు. శర్మ చేతికి నోట్‌బుక్ రాలేదు సరికదా—ఒక బలమైన హస్తం అతన్ని ముందుకు గుంజింది. అదే సమయంలో మరో బలమైన హస్తం అతని నోటిని గట్టిగా మూసింది. ఆ తరువాత మెత్తని దేదో అతని ముక్కుకు అదిమి పెట్టబడింది.



"....బంగారు పెన్నులమ్ముతాం బంగారు పెన్నులూ" అని అరవసాగాడు. "స్వామీ నాకొకటి తెచ్చిపెట్టరూ" అంది సీత గోముగా రాముడిజుట్టులోనికి వేళ్లుపోనిస్తూ. చేసేదేమీలేక రాముడట్టు బయలదేరినంతనే రావణుడువచ్చి "సీత భర్త రాముడు మరణిస్తే బ్లాక్ అండ్ వైట్‌లో ఆర్ట్ ఫిలిం తీస్తాడు. కాపీ నాతో వస్తే ఈస్ట్‌మన్ కలరులో, సినిమాస్కోపు టాడేవోల్లో, మల్టీస్టారర్ తీస్తా....రచయిత్రిగా నీకపుడే ఆనందం" అన్నాడు. రావణుడ్నిచూసి సీత భయపడి మూర్ఛపోయింది.

---

క్షణంలో ఒక చిన్న పార్శిల్ రూపం ధరించాడు శర్మ: అతని దేహాన్ని కారులోకి నెట్టారు.

శర్మ ఉంటున్న సందు దాటగానే శర్మ నోటిని అదిమి పెట్టిన చెయ్యి సడలింపబడింది. గద్దగా అరుద్దామనుకున్నాడు శర్మ. కాని తల వెనుక చల్లనిదేదో గుచ్చుకుంటోంది. కళ్ళెత్తి చూశాడు శర్మ. అది పిస్టల్.

'నన్ను కిడ్నాప్ చేశారు' అనుకున్నాడు శర్మ. వివిధ అనుభూతుల్ని ఒక్కసారిగా ఆకళింపు చేసుకోలేక శర్మ మూర్ఛబోయ్యాడు!

తరువాత స్పృహ వొచ్చేప్పటికి ఒక మెత్తని పక్కమీద పడుకొని ఉన్నాడు. ఎక్కువ కాంతి లేని గదిలో ఆ ముగ్గురూ అతని మీదికి వొంగి చిరునవ్వులు నవ్వారు.

"సారీ—మిష్టర్ శర్మా! నీ మొత్తం శరీరాన్ని దొంగలించే ఉద్దేశ్యం మాకు లేదు. మీ తలమీద ఉన్న ఆ 'ఆబూ', దానిమీదనే మా లక్ష్యం. మా తొందరలో దాన్ని ఏరి పారేస్తే అది మా ప్రాణాన్నే తీయవచ్చు. ఇప్పుడది సమర్థుడైన శస్త్రకారునిచేత తొలగించవచ్చు. ఆ ఆబూ మాత్రం మేము తీసుకొని, కొద్ది రోజుల్లోనే మిమ్మల్ని విడుదల చేస్తాము. మీరు సహకరిస్తారని ఆశిస్తున్నాము" అన్నాడొక యువకుడు.

చాలా కష్టంమీద శర్మ తన కన్నీరు ఆపుకోగలిగాడు.

"నిజానికి ఈ కణితి తొలగించుకునేందుకే నేను మీ దేశానికి వచ్చాను. ఐతే మీరు ఏ శస్త్రచికిత్సా సుపత్రి మనుషులో నేను తెలుసుకోవచ్చునా?" అన్నాడు శర్మ.

"మిష్టర్ శర్మా! మిమ్మింకా శత్రువుల జాబితాలో వేయ లేదు మేము. అందుకని ఉన్న దున్నట్లుగా చెపుతాము. అమెరికన్ అధ్యక్ష పదవికి పోటీ చేసే డూమ్ డానియల్, తాలూకు మనుషులం మేము. మిమ్మల్ని అడ్డం పెట్టుకొని బాల్డ్ బ్రెస్ట్‌గాడు, మా అభ్యర్థిని హేళన చేయటాన్ని మేము భరించలేము. మమ్మల్ని నమ్మండి! ఈ బాల్డ్ బ్రెస్ట్ గాడు చిరుతపులి! విధిశాస్త్రా మీకు ప్రసాదించబడిన ప్రపంచ ప్రసిద్ధి కెక్కిన ఈ 'ఆబూ' బాల్డ్ బ్రెస్ట్‌గాడి ఎన్నికల ప్రచారానికి ఉద్దేశింపబడిందనే మాట మేము నమ్మలేము. అందుకని ఈ ఆబూను నాశనం చేసేతీరాలి" అన్నాడా యువకుడు మృదువుగా.

"ఆబూను నాశనం చేయటమా! దయచేసి నన్ను విడుదల చేయండి. ఈగిల్ కంపెనీలో నా ఉద్యోగంతోనే నేను తృప్తిపడతాను. ఎన్నికల విషయాల్లో నేను తల దూర్చను. ఇది నా వాగ్దానం!" అన్నాడు శర్మ.

"మిష్టర్ శర్మా! ఇప్పుడంతా మించిపోయింది. మీరు బాల్డ్ బ్రెస్ట్‌గాడి ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యారనే విషయం వార్తా పత్రికల ద్వారా ఖండమంతా పాకిపోయింది. ఈగిల్స్ దగ్గర కొన్ని వందలమంది ప్రతి రోజూ మిమ్మల్ని చూస్తూంటారు. మిమ్మల్ని చూడగానే బాల్డ్ బ్రెస్ట్‌గాడే వాళ్ళకు జ్ఞాపకం వస్తాడు. మీరు సృష్టించిన కుతూహలం ఓటర్లను బాల్డ్ బ్రెస్ట్‌కు ఓట్లు వేసేందుకు ప్రోత్సహిస్తుంది. అదీగాక మీరు నోరు మూసుకు కూర్చున్నా, యీ ఎన్నికల ప్రచారం నుంచి మీరెందుకు నిష్క్రమిస్తున్నారనే విషయంమీద అనేకమంది తర్జనభర్జనలు జరుపుతారు. అలాటిది జరిగేందుకు వీల్లేదు. మేము రెండు మార్గాలు చెపుతాము!"

"చెప్పండి" అన్నాడు శర్మ సగం చచ్చి.

"మీరు ఆపరేషన్‌కు ఇష్టపడినట్లు రాసి ఇచ్చి, ఆపరేషన్ ద్వారా మీ ఆబూను తొలిగించనివ్వండి. లేదా...."

"లేదా?"

"చెప్పటానికి కాస్త వెగటుగా వుంది....విజ్ఞులైన మీరు అపార్థం చేసుకోరని ఆశిస్తున్నాము. రెండోదేమంటే—మా వాన్ ముందు మీరు నిలబడి ఉంటారు. జాగ్రత్తగా మేము మిమ్మల్ని రోడ్డు మీదికి నెట్టేస్తాము. సిద్ధంగా ఉన్న కారొకటి మీ మీదినుంచి వెళ్ళిపోతుంది. ప్రమాదవశాత్తూ మీతోపాటు మీ ఆబూ కూడా ఈ ప్రపంచంనుంచి శాశ్వతంగా మాయమౌతుంది."

"భగవాన్!" అని శర్మ మూలిగాడు.

"దయచేసి ప్రశాంతంగా ఉండండి" అన్నాడు ఆ త్రిమూర్తుల్లో ఒకడు, శర్మ మొహంమీది స్వేదబిందువుల్ని సున్నితంగా తుడిచి. ఆ తరువాత తన మొహంమీది చెమట కూడా తుడుచుకున్నాడు.

"అంతా స్పోర్టివ్‌గా తీసుకోండి" అన్నాడు ఇంకోడు.


వెకి వెక్కి ఏడుస్తూ "నేను స్వదేశానికి తిరిగి వెళ్తాను" అన్నాడు శర్మ.

"అంత చెడు తలపేం లేదు" అన్నాడు ఆ గాంగ్‌కు నాయకుడల్లే ప్రవర్తిస్తున్న వ్యక్తి.

"ఇండియా అద్భుతమైన దేశం!" అన్నాడు శర్మ వెక్కిళ్ళ మధ్య.

"ఔను....ఒప్పుకుంటాను. ఒక వసంతమంతా నేను హిమాలయా పర్వత ప్రాంతాల గడిపాను. స్వర్గమల్లే ఉన్నది. అద్భుతం! అనేది సరైన మాట!" అన్నాడు ఒకడు.

"నేనున్న టౌన్‌లో వందల కోయిలలు వసంతాగమనాన్ని సంగీతం ద్వారా తెలియబరుస్తవి" అన్నాడు శర్మ.



"సీత రాసిన నవలే అంత బరువు, సీతెంత బరువుంటుందో" అన్నలాజిక్కు గుర్తుకొచ్చి ఎందుకయినా మంచిదని భూమినే పెకలించుకు పోయాడు రావణుడు. మధ్యలో మెలకువవచ్చి తన నగలూ పెన్నూ మూటగట్టి కిందపడేసి మళ్ళీ మూర్ఛబోయింది సీతమ్మ! ఆనక ఆ మూటచూసి లక్ష్మణుడు "నగలసంగతి తెలీదుగానీ ఈ పెన్నుమాత్రం వదినదే అన్నయ్యా" అన్నాడు రాముడితో. రాముడు, లక్ష్మణుడూ సీతకోసం అడివంతా తెగ వెదికారు. "నగంతీసిన నా సినిమా ఏంగాను రావుడోయ్" అని వాపోయాడు రాముడు.

---

"ఈ పాడు పట్టణంలో అందర్యుద్ధానికి ముందు ఏ పక్షయినా చూసివుండొచ్చు" అని తన విచారాన్ని వెలిబుచ్చాడు ఇంకోడు.

"ఇండియాలో నాకు తల్లి వున్నది. అలాటి అమ్మ ఇంకెవరికీ వుండదు" అని శర్మ మళ్ళీ కుళ్ళి ఏడ్వసాగాడు.

"మా అభినందల్ని ఆమెకు అందజేయండి. మా కానుకగా మీరు ఆమెకో గౌను కొనియిస్తే మేము కృతజ్ఞులుగా వుంటాము. భారతదేశంలోని తల్లులకి వేరెవరూ సాటిరారు!" అన్నాడు నాయకుడు. ఆ తరువాత ముగ్గురూ కళ్ళు తుడుచుకొని శర్మ తలను ముద్దాడారు.

ఆ తరువాత అరగంటలోనూ శర్మకు బ్రాందీ, విస్కీ, బీరు, కాఫీ, టీ మొదలైన వాటిని అందించారు. శర్మ అవేమీ ముట్టుకోకుండా ఒక చాక్‌లెట్ బార్ మాత్రం తీసుకొని, దుఃఖపడుతూ తన మాతృదేశాన్నీ, మాతనూ దర్శించాలనే తీవ్రవాంఛను అనేకసార్లు వెల్లడించాడు. ఆ తరువాత స్వర్గం తల్లికన్నా, దేశంకన్నా గొప్పది కాదనే సంస్కృత శ్లోకాన్ని కూడా వారికి వినిపించాడు.

ఈసారి దగ్గర దార్లో కారు నడిపి శర్మను అతని ఇంటి ముందు దించి, నోట్లబొత్తులు కొన్ని శర్మజేబుల్లో కుక్కుతూ "నీ ప్రయాణ ఖర్చులకూ, అమ్మగారి కానుకలకూ ఈ సొమ్ము. బాల్డ్‌బ్రెస్ట్‌గాడి దగ్గర కొంతమంది క్రూరులైన రౌడీలు వున్నారు. ఈ విషయం ఏమాత్రం పైకి పొక్కినా నీ ప్రాణానికి ముప్పు తప్పదు. అలాటి సందర్భంలో మేము నిస్సహాయులమౌతామని బాగా గుర్తుంచుకో" అన్నారు.

శర్మ త్వరతర్వగా ఇంట్లోకి వొచ్చి తలుపు గడియపెట్టి తన జేబులోని సొమ్ము లెక్కించాడు. పదివేల డాలర్లు!

ఒక గ్లాసు మంచినీళ్ళు తాగి సానిటరీ వాలాకు ఫోన్ చేశాడు. "నేను ప్రయాణానికి సిద్ధమౌతున్నాను. నేను మా ఇంటిదాకా జేరేందుకు టికెట్—ఇరవైనాలుగ్గంటల్లో తెప్పించే ఏర్పాట్లు చేయగలరా!" అన్నాడు శర్మ.

రాయబారి సానిటరీవాలా దగ్గర్నుంచి ఫోన్ తీసుకున్నాడు. "మిష్టర్ శర్మా! భారతప్రభుత్వం తరపున మీ నిర్ణయాన్ని అభినందిస్తున్నాను. మీ దేశభక్తికి జోహార్" అన్నాడు రాయబారి.

## 9

అమెరికా నుంచి ఇండియాకు చేసిన ప్రయాణంలో శర్మ గుండెలు బరువెక్కుతూనే వున్నవి

'మెరిలిన్ నాకు హృదయం లేదన్నది' అని తనలో తను సణుక్కున్నాడు. మెత్తని దిళ్ళమీద తల వాల్చుతూ తన ఈ బాధకు కారణం కూడా తెలుసుకున్నాడు. మెరిలిన్ దగ్గర సెలవు తీసుకోకుండానే తను అమెరికా నుంచి బయలుదేరవలసి వొచ్చింది.

"మెరిలిన్! నీ సలహాలను అనుసరించని నేరానికి శిక్షలు అనుభవిస్తున్నాను. ఈ జీవితంలో ఎప్పుడన్నా మనం తిరిగి కలుసుకుంటామో లేదో నాకు తెలియదు. నీవు ఇండియాకు వొస్తే నిన్ను ఆహ్వానించేవరకూ నేను బతికివుంటానో లేనో కూడా తెలియదు. నేను అమెరికా రావటమనేది కలలోని మాట!" అని ఒక వుత్తరం రాసి అమెరికన్ విమానాశ్రయంలోనే మెరిలిన్‌కు పోస్టుచేశాడు శర్మ. ఈ ఉత్తరం 'ప్రేమలేఖ' అనబడుతుందో లేదో ఊహకందని విషయంగా తోచింది శర్మకు.

చివరకు మేఘాల గుండా దేవాలయగోపురాలూ, పెద్దపెద్ద మేడల పైభాగాలూ కనిపించి, తన పట్టణం జేరాననే విషయం తెలియటంతో శర్మ హృదయభారం తగ్గింది.


ఒక పెద్దగుంపు విమానాశ్రయంలో దర్శనమిచ్చింది శర్మకు. అనేక సంవత్సరాలుగా ఇంతమంది భారతీయులు గుమికూడటాన్ని శర్మ చూడలేదు. అతనికి ఎంతో ఆనందమైంది. ఏ కేంద్రమంత్రో విమానంలోంచి దిగబోతున్నాడని శర్మ అనుకున్నాడు.

కాని అతను లాండింగ్ సైట్ నుంచి బైటికి వొస్తుండగా ఆ గుంపులోని ముఖాలన్నీ తనకు పరిచయమైనవేనని తోచింది. వాళ్ళందరూ రూప్‌లాల్ మిల్స్‌లోని తన తోటిపనివాళ్ళు.

వాళ్ళందరూ తనను ఆహ్వానించేందుకే వొచ్చారనే విషయం త్వరలోనే అర్థమైంది శర్మకు. మిల్స్ యజమాని రూప్‌లాల్ స్వయంగా శర్మకు ఎదురువెళ్ళి మేలురకపు కర్పూరపు వుండలతో తయారైన మాల వేశాడు.

టాపు తీసేసిన జీప్‌లో శర్మ రూప్‌లాల్ పక్కనే కూర్చున్నాక ఊరేగింపు ఆరంభమైంది. మిల్స్‌లో పనిచేసే వాళ్ళు అనేక వాహనాల్లో ఊరేగింపుకు వెనుకగా ప్రయాణించారు. జీప్‌కు ముందు భాగంలో "భారతదేశం గర్వపడే వ్యక్తికి స్వాగతం-సుస్వాగతం!" అని రాయబడిన బోర్డు వేళాడుతోంది. సరాసరి అందరూ ఫాక్టరీ ప్రవేశించారు. శర్మ గౌరవార్థం అక్కడొక బ్రహ్మాండమైన విందు ఏర్పాటు చేయబడింది.

మనసు భారంగావున్నా శర్మ తనకు తాను ఉత్సాహపరచుకోసాగాడు. 'ఈ దేశం నన్ను ఇంకెన్నాళ్లు తెలుసుకోలేకుండా వుండగలదు! పూర్వంవలె నన్ను లెక్కచేయకుండా వున్న నేరానికి నాకిప్పుడు బ్రహ్మరథం పట్టవలసి వచ్చింది కదా!' అనుకున్నాడు శర్మ.



రావణుడు సీతను అశోకవనంలో నిర్బంధించి, "రెండు నెలల్లో సినిమానవల రాసివ్వ"మని శాసించాడు. సీతకు బోలెడంత దిగులేసింది. "పక్కన ఇంగ్లీషు నవలలూ, కనీసం పాత తెలుగు నవలలేనా లేకుండా నవల రాయమంటే ఎలా" అనుకుని దిగులుపడి, వీల్లేదంది.
రావణుడు హుంకరించి "ఫలితాలు తీవ్రంగా ఉండగలవు జాగ్రత్త" అని వార్నింగిచ్చాడు!
"ఈసారి నవలేదేనా రాస్తే పీడ్లాంటి విలనుపాత్ర ప్రవేశపెట్టా" లనుకుంది సీతలోని రచయిత్రి
రావణుడు మర్నాలుగు వార్నింగులిచ్చి పొగలు కక్కుతుంటూ ఆవేశంగా వెళ్ళిపోయాడు.

ఆ తరువాత రూప్‌లాల్ ఇంటి దగ్గర దింపి "మిష్టర్ శర్మా! త్వరలో జనరల్ ఎలెక్షన్స్ వొస్తున్నవి" అన్నాడు.

"అలాగా!" అన్నాడు శర్మ. ఎన్నికల సందర్భంగా తాను అమెరికాలో పడినపాట్లు, కావు తప్పి నన్ను లొట్టపోయిన విషయమూ మొదలైనవి అతనికో పీడకలగా కనిపించినవి.

"ఎసెంబ్లీ సీటుకి నేను పోటీ చేస్తున్నాను" అన్నాడు రూప్‌లాల్.

"తప్పకుండా—మీరే అందుకు సమర్థులు!"

"నా ప్రత్యర్థి తను తాను అభ్యుదయవాదిగానూ, నన్ను క్రూరుడుగానూ ప్రచారం చేస్తున్నాడు."

"వాడు దుర్మార్గుడై వుండాలి" అన్నాడు శర్మ.

"నిజమే; కాని అతనికి అనేక అవకాశాలున్నవి. ఈ సందర్భంగా నాకు నీ సహాయం కావాలి."

"ఎలా?"

"నాకు గాను నీవు కాన్వాస్ చేయాలి. మీ 'ఆబూ' ఈవిధంగా ప్రజాసేవకు ఉపకరిస్తుంది. ఏమంటారు?" అన్నాడు రూప్‌లాల్.

శర్మకు తాను అవమానపడుతున్నట్లనిపించింది. ఈ స్వాగతమూ, ఈ బ్రహ్మాండమైన విందూ తనకోసంగా ఎందుకు ఏర్పాటుచేయబడిందో శర్మకు ఇప్పుడు అర్థమౌతోంది. అమెరికన్ ప్రెసిడెంట్ ఎన్నికలకు తాను ఉపయోగపరచలేని 'ఆబూ'ను ఊరూ పేరూ లేని రూప్‌లాల్ కోసం ఉపయోగించడమా—ధూత్!

మరో కొత్త ఊహ శర్మ తలలో మెరిసింది. ఐతే దాన్ని బైటపెట్టకుండా, ప్రశాంతంగా ఉండగలిగాడు.

ఇంటికిరాగానే తల్లి ఎదురై "బాబూ! మళ్ళీ ఆబూతోనే తిరిగి వచ్చావు దేనికీ?" అని అడిగింది.

"అమ్మా! అమెరికాలో ఈ ఆబూకు జరిగిన వైభోగం తాలూకు వార్తా పత్రికల రిపోర్టులన్నీ నీకు పంపినా దీని ప్రాముఖ్యత నీకు అర్థంకాలేదా? నా ఆబూని చూసి ప్రపంచమంతా సంభ్రమాశ్చర్యాల్లో మునిగి తేలుతుంటే నీకుమాత్రం ఇదొక వ్యాధివలె కనిపిస్తోందా? కొద్దిరోజుల ఆగు-దీని తడాఖా చూపిస్తాను" అని శర్మ నవ్వాడు.

మర్నాడు శర్మ రూప్‌లాల్‌కు ఫోన్‌చేసి తాను తీసుకొన్న రెండు నిర్ణయాలనూ వివరించాడు. "మిల్స్‌లో నా ఉద్యోగానికి రాజీనామా ఇస్తున్నాను. ఎసెంబ్లీ సీటుకు నేనే పోటీ చేయదలిచాను" అని చెప్పాడు. రూప్‌లాల్ నీళ్ళ కారిపొయ్యాడు.

ఇప్పుడు ఎసెంబ్లీ సీటుకు ముగ్గురు పోటీ పడ్డారు. ఎలాగైనా మెరిలిన్‌ను మరిచిపోయ్యేందుకు ఎన్నికల ప్రచారంలో శర్మ మునిగి తేలాడు. స్థానికంగా ఉన్న అనేకమంది దేశభక్తులు శర్మకు పని చేశారు. అనేకమంది యువకులు ప్రపంచ రికార్డు స్థాపించిన ఆబూ యజమానిగా శర్మకు హృదయపూర్వకంగా విశేష ప్రచారం చేశారు. ఇంతకుపూర్వం శర్మ ఆబూ హాస్యాస్పదంగా ఉన్నా, ఇప్పుడు దానికో అదృశ్యశక్తి వొచ్చినట్లయింది. పెద్దలకున్నూ ఆబూమీద గుడ్డినమ్మకం ఏర్పడింది.


"ప్రపంచంలోకల్లా గొప్పదైన ప్రజాస్వామ్యం - అమెరికా శర్మను చాంపియన్‌గా గుర్తించింది. స్వదేశం ఆయన్ను గుర్తించ లేదా?" అన్న వాక్యాలు శర్మ తలమీద రంగు రంగుల్లో ముద్రించి, గోడలన్నిటిమీదా అంటించ బడినవి.

మిస్ చచి వక్షోజాల మధ్య శర్మ తల ఉంచిన బొమ్మపడిన హాలోకాస్ట్ పత్రికను సంపాయించాడు రూప్‌లాల్. ఆ బొమ్మ వేల సంఖ్యలో ముద్రించి పంచబడింది. 'ఇలాటి వ్యక్తికా మీ ఓటు?' అన్న ప్రశ్న వేయబడింది.


శర్మకు ప్రచారం చేసేవారు 'మనం లెక్కచేయని ఆబూ సప్త సముద్రాల ఆవలిగట్టున దేవసుందరి వక్షోజాల మధ్య ఎంత గొప్ప గౌరవాన్ని పొందిందో గమనించండి!' అని ప్రచారం చేశారు. కొన్ని టీ షాపులవాళ్ళు దాన్ని ఫ్రేమ్ కట్టించి వేళ్ళాడేశారు.

శర్మ పార్టీవాళ్లు కొత్త ప్రచారం సాగించారు: 'ఈ బొమ్మ తనదికాదని శర్మ ఏనాడూ అనలేదు. సత్యాన్ని సత్యంగా ఒప్పుకోవటం శర్మకే తగును! ఈ బొమ్మ పగటిపూట తీయబడింది, అది వార్తా పత్రికల్లో లక్షలాది కాపీల్లో అచ్చవుతుందనే విషయం కూడా శర్మకు ముందుగానే తెలుసు. ఐనా కూడా అతను నిర్భయంగా సత్యాన్ని స్వీకరించాడు. రూప్‌లాల్ కానీ, మరో అభ్యర్థి కానీ ఇలాటి రహస్యాలను బైటపెట్టగలిగిన సాహసాన్ని ప్రదర్శించ గలరా!'

మొదటి గుండెపోటుకు గురవకముందు రూప్‌లాల్ 'ఈ ప్రపంచ విషాధాలే విచిత్రం!' అన్నాడు. అభ్యుదయ వాది అన మరొక అభ్యర్థి గొంతు చించుకొని అరిచీ, అరిచీ చివరకు గొంతు పోయి మంచాన పడ్డాడు.



సీతను వెతుక్కుంటూవచ్చిన ఆంజనేయుడు ఆమెను రావణుడి ప్రెస్సుపక్కనే ఉన్న అశోక వనంలో కలిసి పరామర్శించాడు. "భుజాలమీద ఎత్తుకెళతా రండమ్మా" అంటే "అక్కర్లా, ఆడ వాళ్లు ఒహళ్ళ భుజాలమీద ఆధారపడాల్సిన పన్లేదు. నేనే ఏదో ట్రిక్కువేసి తిరిగొస్తాలే" అంది. ఆ తర్వాత రావణుడి ప్రెస్సువర్కర్లు కొందరు హనుమంతుణ్ణిచూసి పట్టుకొని, తోకకు నిప్పు అంటించారు. అప్పుడతడు నిప్పున్న తన తోకతో ప్రెస్సుకాస్త ఆ తగులపెట్టి రాముడి దగ్గరికి వెళ్ళిపోయాడు.



సీత ప్లాను ఆలోచించేసింది. రావణుణ్ణి పిలిపించి "ఫీక్కావలసింది సినిమానవలేగా....రాసిస్తా.... కానీ రాసివ్వగానే నన్ను నా మానాన వదిలేయాలి. సరేనా" అంది.
సంతోషంతో ఎగిరి గంతేసాడు రావణుడు.
"సరే అయితే కాసిని రీములపేపర్లూ పెన్నూ పంపించు. నన్నెవరూ డిస్టర్బు చేయకండి. ఈలోగా నాకు రావాల్సిన రెమ్యూ రేషను రెడీగావుంచు" అంది సీత తనప్లాను నెమరు వేసుకుంటూ....

---

శర్మ దగ్గర చాలా డబ్బు చేరింది. సక్రమమార్గానే ఆ పైకమంతా ఇండియాచేరి బాంక్‌లో ఉన్నది. శర్మ సలహాదారులు ఆ డబ్బు తీయవొద్దనీ, అలా తీసినట్లయితే నియమిత వ్యయంకన్న ఎక్కువ ఖర్చుపెట్టాడని ఇతరులు అనే అవకాశముంటుందనీ చెప్పారు. రూప్‌లాల్ నల్ల సొమ్ము సంచులతో కుమ్మరించాడు.

ఓట్ల లెక్కింపు ఆరంభమైంది. తన ఇద్దరు ప్రత్యర్థులకూ కలిపి వొచ్చిన ఓట్లకన్న శర్మకు పడిన ఓట్లే ఎక్కువని తేలింది.

"చూశావా అమ్మా! నన్నూ నాతోపాటు నా ఆబూనూ దీవించు. మంత్రి కాకపోయినా, ఉపమంత్రిపదవి రావాలని దీవించు" అన్నాడు శర్మ.

అతని తల్లి నిట్టూర్చి "బాబూ! ఎన్నికల్లో విజయం పొందటం నీకు మేలుచేసిందని నేను నిశ్చయంగా చెప్పలేను. అదీగాక సాధారణ మానవినైన నా దీవెనలు నీకెందుకు? నీకు నిజంగా ఆధ్యాత్మిక చింతన ఉంటే నా గురువుగారి దగ్గరకు రా. ఆయన దీవెనలు నీకు తప్పక మేలుచేస్తవి" అన్నది.

"కాని అమ్మా! నాకీ గురువులమీద నమ్మకంలేదు. నా ఆబూ మీదనే నా విశ్వాసం" అన్నాడు శర్మ.

అమ్మ మెదలకుండా ఊరకుంది.

శర్మ ఆశించినట్లు ఉపమంత్రి కాలేదు.రాజకీయ అస్థిరత్వంలో అసలు మంత్రిమండలే పడిపోయేట్లుగా ఉన్నవి పరిస్థితులు. చాలా మంది ప్రత్యర్థపక్షానికి వెళ్లటం, తిరిగి ఇటురావటం చేశారు. ఇదంతా ఎలా జరిగిందో ఆ సభ్యులు సంజాయిషీ చెప్పారు. 'రంగు సోడాలని పొరబడి అవి తాగి ఆ మైకంలో మేము ప్రత్యర్థి పక్షానికి చేరుతున్నామనే కాగితాలమీద సంతకాలు చేశాం. నిజానికి మేము అమాయకులం!'. స్వతంత్రుడుగా పోటీచేసినా శర్మ ఏ పార్టీలో జేరాలో తేల్చుకోకముందే మంత్రిమండలి పడిపోయి, ఎసెంబ్లీ రద్దు చేయబడింది.

మళ్ళీ ఎన్నికలు వచ్చినవి. పూర్వంవలె ఇప్పుడు ఆబూ అద్భుతాలను సాధించగలదనే నమ్మకం శర్మకు కానీ, అతన్ని బలపరిచేవారికి కానీ లేదు.

"వీలైనంత త్వరలో నన్ను మీ గురువుగారి దగ్గరకు తీసుకొని వెళ్ళవమ్మా!" అన్నాడు శర్మ తల్లితో.

"తప్పకుండా....దేవుడు నిన్ను రక్షించు గాక!" అన్నది అమ్మ.

## 10

ఆశ్రమ వాతావరణం ప్రశాంతంగానూ, కరుణామయంగానూ ఉన్నది. శర్మ శరీరం జలదరించింది.

గురువుగారి పాదాలముందు తల్లీ కొడుకులు సాష్టాంగ పడ్డారు. గురువుగారు వారి తలలు తాకి నవ్వారు. శర్మ ఒక కొత్త అనుభూతిని పొందాడు. సముద్రంలో మునిగిపోయి, మరుక్షణంలోనే తేలినట్లయింది. ఈ అనుభూతితో అతని మనస్సు తేలికై, వైశాల్యం పెరిగినట్లనిపించింది.

మర్నాటి ఉదయం టీ తీసుకొని అమ్మ శర్మ గదిలోకి వెళ్ళి అతని తల ముట్టుకుంది. ఆమె ముఖం విప్పారింది.

"నీకు గురువుగారిమీద నమ్మకం లేదు కదూ!" అన్నది అమ్మ. "లేచి ఒకసారి అద్దంలో చూసుకో. అది....అది....కరిగి పోతోంది. దాదాపు మాయమైంది!"

"ఏమిటి నువ్వనేది....ఏది కరిగి మాయమై పోతోందంటావు?" అంటూ శర్మ ఒక్క ఊపున లేచి అద్దం ముందుకు పరుగెత్తాడు.



మొదట తెలుగులోవచ్చి, పిదప తమిళంలో, కన్నడంలో, మళయాలంలోనూ రీమేక్ చేయబడి. ఇపుడు 'రీసెంట్‌గా' హిందీలోవచ్చిన ఒక సినిమాకథను, చాలా పాపులర్ కథను సెలక్టు చేసుకుంది సీత. దాన్ని మక్కీకిమక్కీ డైలాగులతో సహా అలాగే రాసేసింది. "ఇప్పటికే పదిసార్లు చూసేసిన సినిమా కనక తప్పక 'ఫ్లాప్' అవుతుంది. పైగా కాపీరైట్ల గొడవతో రావణుణ్ణి కోర్టుకీడుస్తారు మిగతా భాషల ప్రొడ్యూసర్లు. దాంతో ఇక పుట్టగతులుండవీ దుర్మార్గుడికి" అనుకొని నవలను చకాచకా పూర్తి చేసేసింది సీత.




కథ ఇక్కడితో పూర్తవుతుంది. ఎందుకంటే 'రామాయణం' వంటి కథను 'కామెడీ'గానే పూర్తి చేయాలి గనుక. అంచేత ఇంపైన కథను నేను వ్రాయకూడదు. కాబట్టి, రావణుడి సినిమా రిలీజయిందనీ, పదిసార్లుచూసిన ప్రేక్షకులే చప్పట్లుకొట్టి విజిల్సువేసి ఆ మల్టీస్టార్ చిత్రాన్ని 'హిట్' చేసారనీ నేను వ్రాయను. దురదృష్టవశాత్తు రాముడి ఆర్ట్‌ఫిలింకి ప్రభుత్వం అవార్డు వచ్చిందనీ, ఆ తర్వాత మీ కందరికీ తెలిసిన ఆ 'ఆర్ట్ ఫిలిం' కలెక్షన్ల సంగతీ నేను వ్రాయను. రావణుడు ఆపై 'పుంఖాను పుంఖాలుగా' మల్టీస్టారర్లు మొదలెట్టాడనికూడా రాయను. అంచేత ఈకార్టూను కథ కంచికీ, మీరు తర్వాతి పేజీకీ....గుడ్ బై॥"

—శశిధర్.

మరు క్షణంలో శర్మ అరిచాడు: "ఇంత ప్రమాదం ఎలా జరిగింది? నా ఆబూను రెట్టింపు చేయమని గురువుగార్ని నేను మనసులో కోరుకున్నాను. ఆ విధంగా జరిగినట్లయితే ఎన్నికల్లో నాకు విజయం తప్పదని భావించాను. అందర్నీ ఆశ్చర్యపరిచి ఉండే వాణ్ణి కదా! నేను కోరుకున్న దానికి సరిగ్గా విరుద్ధంగా ఎందుకు జరిగింది!"

"నీ యీ ఆబూను వొదిలించమని నేను గురువుగార్ని కోరాను" అన్నది అమ్మ.

"అమ్మా! ఇప్పటికైనా నాకు అర్థమవలేదా? ఈ ఆబూ లేకుంటే నాలో ఇక మిగిలిందేమిటి?" అని శర్మ అరచేతులతో మొహాన్ని కప్పుకున్నాడు.

"నాయనా! దుఃఖపడకు. మొహమెత్తి ఎవరు వచ్చారో చూడు!" అన్నది అమ్మ.

శర్మ మొహమెత్తి "మెరిలిన్!" అని అరిచాడు.

మెరిలిన్ అమ్మకు నమస్కరించి శర్మవైపు కఠినంగా చూసింది.

శర్మ కళ్ళు తుడుచుకుంటు ఎంతో వేదనగా అన్నాడు: "మెరిలిన్! నన్ను మెచ్చుకునేందుకు నాలో ఇంకేమి మిగిలి వుంది? నీవు ఎంతో ప్రేమించిన ఆబూ సూర్యకిరణాలకు మంచుగడ్డ వలె కరిగిపోతోంది. నిజానికి మొత్తమంతా మాయంగాక పూర్వమే నీవు రావటం మంచిదైంది."

"ఎంత అద్భుతం!" అన్నది మెరిలిన్. "భగవాన్! శస్త్ర చికిత్స లేకుండానే ఆబూ మొత్తాన్ని కరిగించు."

మెరిలిన్ సీతాకోక చిలుకల్లే శర్మ చుట్టూ ఆనందంగా నాట్యం చేసింది.

"మెరిలిన్! నీ ప్రవర్తన విచిత్రంగా వుంది. ఆబూ మీద విరోధ భావం ఏర్పడిందా? అలాటి భావం నీకు ఉండదనే అనుకుంటున్నాను. బాల్డ్‌బ్రెస్ట్‌గాడి కంప్యూటర్ ఫలితాన్నిబట్టి నీ అనురాగమంతా ఆబూ మీదనే కేంద్రీకరించబడి ఉంటుందని తేలింది" అని శర్మ కళ్ళు తుడుచుకొని తల్లి మీద వాలిపోయాడు.

"ఆబూ లేని శర్మ మీదనే నా అనురాగం! బాల్డ్‌బ్రెస్ట్‌గాడి కంప్యూటర్ అబద్ధాల పుట్ట" అన్నది మెరిలిన్.

హఠాత్తుగా శర్మ ముఖంలోకి వెలుగొచ్చింది.

"ఆబూ కారణంగా నాకు ఓట్లు పడినవి. ఇప్పుడు ఆబూ దానంతటదే మాయమైన అద్భుతాన్ని చూపి ఓట్లు ఎందుకు సంపాయించలేను? ప్రపంచంలోకల్లా పెద్దదైన ఆబూను పెంచి పెంపొందించిన కీర్తి నాకు ఉన్నప్పుడు, దాన్ని మాయం చేయగల నా శక్తిని కూడా ప్రపంచం గొప్పగానే భావించి తీరాలి!" అన్నాడు శర్మ.

"కాని నీ ఆబూ మాయమవటాని క్కారణం గురువుగారి మహత్తూ, ఆయన దీవెనలూను" అన్నది తల్లి.

"నిజమే! కాని ఆయన దీవెనలు ఎంత గొప్పగా పనిచేసినవో తెలియటంలేదా? గురుగారి ప్రేమకు నే నెంత పాత్రుణ్ణో అర్థమవటం లేదా?" అన్నాడు శర్మ.

"బాబూ! నీకై నీవు కట్టుకున్న గూడులోనుంచి బైటికి రా. గురువుగారి దీవెనలు నీ ఆబూ బాధనుంచి నీకు విముక్తి ప్రసాదించేందుకు ఉద్దేశించబడినవి. ఆ దీవెనల ఆధారంగా నీ వేదో సాధిద్దామనుకోవటం మూర్ఖత్వం. నీకీ ఆబూ భారం వొదిలిపోయి మనస్సూ, శరీరమూ తేలికైన విధంగానే—యీ ప్రపంచానికి ఆబూ కారణంగా ఏర్పరుచుకొన్న చీకటి తెరలు కూడా తొలిగించబడి, వెలుగు కనిపిస్తుందని ఆశిస్తున్నాను. నా యీ కలను నిజంచేసి నన్ను కాస్త సుఖపడ నివ్వవయ్యా!" అన్నది అమ్మ. □